సాక్షి 24|7

విక్రాబాద్

మంగళవారం 2-1-2018



ఆదిదేవుడికి నూతన అలంకారం

కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిధిలోని ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. గొప్ప ఆశయాలు, ఉన్నత లక్ష్యాల సాధన దిశగా సాగుతున్న జీవన పోరాటంలో ఈ ఏడాది తమకు కలిసి రావాలని కోరుతూ యువత, విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. తాండూరులోని భద్రేశ్వరస్వామి కోవెల ప్రాంగణంలోని శివాలయంలో అర్చకుడు విజయ్‌కుమార్ ఆది దేవుడిని అందంగా అలంకరించారు. 2018 రూపంలో పూలను తీర్చిదిద్ది స్వామివారిని సుందరంగా ముస్తాబు చేశారు.

– తాండూరు



జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయిస్తున్న రైతులు

దళారులు, అధికారుల పద్మ వ్యూహంలో చిక్కిన పత్తి రైతు ఎప్పటిలాగే నష్టాలు మూటగట్టుకున్నాడు. మార్కెట్ మాయాజాలం.. వ్యాపారుల దోపిడీ పర్వం.. చోద్యం చూసిన సర్కారీ యంత్రాంగం.. ఇవన్నీ పుడమి పుత్రులను నట్టేట ముంచాయి. జిల్లాలో సాగు చేసిన పత్తిలో 80 శాతం మేర వచ్చిన దిగుబడిని దళారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు కనిష్ట ధరకే కొల్లగొట్టారు. కర్షకులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది.

కొల్లగొట్టారు

మార్కెట్ మాయాజాలంలో
పత్తి రైతు చిత్తు

- పంట విక్రయించిన తర్వాత పెరిగిన ధర
- క్వింటాలుకు రూ.వెయ్యికి పైగా నష్టం
- ప్రభుత్వమే ఆదుకోవాలని వినతి

సాక్షి, వికారాబాద్:

జిల్లాలో పత్తి రైతు పరిస్థితి దయనీయంగా మారింది. ఓవైపు ఈ సీజన్‌లో పంట దిగుబడి గణనీయంగా తగ్గడంతో పాటు దళారుల దగాతో పుడమి పుత్రులు విలవిల్లాడుతున్నారు. కనీసం పంటకు ఖర్చు చేసిన పెట్టుబడులైనా వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. పైరు కాపుమీదున్న దశలో గత సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో భారీ వర్షాలు కురిసి దిగుబడి గణనీయంగా పడిపోయింది. దీనికి తోడు పత్తిని అమ్ముకోవడానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో సవాలక్షా నిబంధనలు విధించడంతో రైతులు బహిరంగ మార్కెట్‌వైపే మొగ్గు చూపారు. ఈ సెంటర్లలో పత్తి మద్దతు ధర క్వింటాలుకు రూ.4,320 ఉండగా.. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.5,000 నుంచి 5,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. సీజన్‌లో

మిగతా 2వ పేజీలో ▶

సీసీఎంబీ ఏమైంది?

FOCUS

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వివరాలు 7లో ▶



- విద్యా వనరుల కేంద్రాల అభివృద్ధికి నిధులు
- 18 మండలాలకు రూ.లక్ష చొప్పున విడుదల
- ఎమ్మార్సీ ఖాతాల్లో డబ్బులు జమ
- హర్షం వ్యక్తంచేస్తున్న ఉపాధ్యాయులు

లక్షణంగా ఎమ్మార్సీలు

తాండూరు:

మండల విద్యా వనరుల కేంద్రాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మౌలిక సదుపాయాల కల్పనకు వీటిని ఖర్చు చేయాలని సూచించింది. పాఠశాలల నిర్వహణ, నివేదికల తయారీపై ఎమ్మార్సీ (మండల విద్యా వనరుల కేంద్రం)ల్లో తరచూ సమీక్షలు నిర్వహిస్తుంటారు. విద్యాభివృద్ధి, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం అమలు, బిల్లుల చెల్లింపు, బోధన తీరు తదితర అంశాలపై హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేస్తారు. అయితే ఎమ్మార్సీల్లో సరైన వసతులు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని పలు మండల విద్యాధికారుల కార్యాలయాల్లో కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా లేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు

మిగతా 2వ పేజీలో ▶

ప్రజా సేవకు అంకితమవుదాం



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాకు చెందిన పలువురు పోలీసు అధికారులు సోమవారం ఎస్పీ అన్నపూర్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీతో కేక్ కట్ చేయించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌లో అధికారులు, ప్రజల భాగస్వామ్యం పెంచాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహులు, డీటీసీ అడిషనల్ రవికుమార్, డీఎస్పీలు శిరీష, రామచంద్రుడు, శ్రీనివాస్, సీఐలు వెంకట్రామయ్య, ఉపేందర్, నిర్మల, శ్రీనివాస్, ఏవీ రంగా, ప్రతాప్‌లింగం, శంకర్, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

– అనంతగిరి(వికారాబాద్)

కోట్‌పల్లిలో నయాజోష్

- ప్రాజెక్టుకు పోటెత్తిన పర్యాటకులు
- సామూహిక వన భోజనాల సందడి
- బోటింగ్‌తో యువత హంగామా

16లో

ప్రజాపోరాటాలు ఉధృతం చేద్దాం

వైఎస్సార్ సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి



సజ్జల రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సాక్షి,హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, మరింత చైతన్యవంతం చేద్దామని, అదే సమయంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాపోరాటాలే శ్వాసగా తిరుగులేని ప్రత్యామ్నాయ శక్తిగా ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని గుర్తు చేశారు. ఈ ఏడాది పూర్తి చేసుకుంటే నేరుగా మనముందు సాధారణ ఎన్నికలే ఉంటాయన్నారు. ప్రతిక్షణం ఎంతో విలువైనదని సూచించారు. పార్టీ శ్రేణులంతా జాగురుకతతో, అప్రమత్తంగా మెలగాల్సిన సమయం ఇదేనన్నారు. మనం ప్రజల్లో మమేకమై పనిచేసే కార్యక్రమాలు, ఏపీ ప్రజల అభ్యున్నతికి, అవినీతి, ప్రజాకంటక చంద్రబాబు పరిపాలనకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టే పాదయాత్రకు మరింత బలం చేకూర్చేవిగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ శేరిలింగపల్లి కో ఆర్డినేటర్ బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పాలెం రఘునాథ రెడ్డి, పార్టీ జీహెచ్‌ఎంసీ జనరల్ సెక్రటరీ ఇమామ్ హుస్సేన్, హబీస్‌పేట్ డివిజన్ అధ్యక్షులు అజయ్‌బాబు, అధ్యాపకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ ప్రారంభం



పోతాయిపల్లి: పొలంలో 24గంటల విద్యుత్ ప్రారంభిస్తున్న సీఎండీలు

శామీర్‌పేట్: రైతులు 24గంటల నిరంతర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ సీఎండి రఘుమారెడ్డిలు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి మండలంలోని పోతాయిపల్లి గ్రామ పరిధిలోని రైతు వెంకట్‌రెడ్డి పొలంలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల బాధలను తొలగించేందుకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నారని ఆ విద్యుత్‌ను రైతులు సక్రమంగా ఉపయోగించుకుని సంవత్సరానికి మూడు పంటలు పండించాలని కోరారు. అటోమెటిక్ స్టార్టర్లు స్వచ్ఛందంగా తీసివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎస్‌ఈ స్వామిరెడ్డి, ఆర్‌ఆర్ ఈస్ట్ ఏఈ మోహన్‌రెడ్డి, డీఇ రత్నాకర్‌రావు, ఏఈలు మోష, శ్రీకాంత్, విజయ్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లక్షణంగా ఎమ్మార్సీలు

▶ మొదటి పేజీ తరువాయి

మండలానికి రూ.లక్ష కేటాయిస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని మండల విద్యా వనరుల కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు వికారాబాద్ పరిధిలోని 18 మండలాలకు సర్వశిక్షా అభియాన్ కింద ఒక్కో ఎమ్మార్సీకి రూ.1లక్ష చొప్పున రూ.18 విడుదల చేసింది. ఈ మొత్తంతో ఎంఈఓ ఆఫీసుల్లో తాగునీటి వసతి కల్పన, మరుగుదొడ్ల నిర్మాణం, శిథిల భవనాల మరమ్మతు, విద్యుత్ సరఫరా పనుల కోసం వెచ్చించనున్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం ఇప్పటికే రూపొందించింది.



ఎమ్మార్సీ కార్యాలయంలో శిథిలమైన మరుగుదొడ్డి (ఫైల్)

తీరనున్న సమస్యలు..

మండల కేంద్రాల్లోని ఎమ్మార్సీల్లో మరుగుదొడ్డి సౌకర్యం లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంపై బషీరాబాద్ కార్యాలయంలో పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తరచూ ఎంఈఓతో గొడవకు దిగేవారు. దీనిపై పలు మార్లు ఆందోళన చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. జిల్లాలోని మిగతా మండలాల్లో సైతం ఇలాంటి దుస్థితే ఉంది.

ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెలలో దీనికి సంబంధించిన పనులు చేపట్టనున్నారు. దీనిపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

డబ్బులు జమయ్యాయి

సర్వశిక్షాఅభియాన్ నుంచి ఒక్కో ఎమ్మార్సీ ఖాతాలో రూ.1 లక్ష జమయ్యాయి. కార్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే నిధుల వినియోగానికి సంబంధించి విధివిధానాల ఉత్తర్వులు ఉన్నతాధికారుల నుంచి ఇంకా అందలేదు.

– వెంకటయ్య, ఎంఈఓ, తాండూరు

కొల్లగొట్టారు

▶ మొదటి పేజీ తరువాయి

ప్రారంభంలో ఏరిన పత్తిని విక్రయించిన రైతులకు కేవలం రూ.3,900 నుంచి రూ.4,200 ధర లభించింది. ప్రస్తుతం రూ.5 వేలు దాటడంతో రైతులు క్వింటాలుకు రూ.వెయ్యి చొప్పున నష్టపోయారు. బహిరంగ మార్కెట్లో మంచి ధర లభిస్తుండటంతో సీసీఐ కేంద్రాలవైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. సీసీఐ సెంటర్ల వద్దే.. జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రైవేటుగా అధిక ధర వెచ్చించి పత్తి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలు వెలవెలబోతున్నాయి. ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని ఆరుగాలం శ్రమించినా ఈసారి దిగుబడి తగ్గి.. దళారుల మాయాజాలంలో చిక్కుకుని రైతులు నష్టపోయారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత, తేమ శాతం పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ విషయంలో మార్కెటింగ్ అధికారులు కూడా పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

దళారుల చెరలో..

విత్తనాలు వేసిన రోజు నుంచి పత్తి ఏరే దాకా ఎదురైన అనేక సమస్యలను అధిగమించి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చేవరకు రైతులు అడుగడుగునా దగాపడుతూనే ఉన్నారు. దళారులు, వ్యాపారులు అనేక రకాలుగా పత్తి రైతును ముంచేశారు. పత్తి నల్లగా ఉందని ధర తగ్గించి కొనుగోలు చేశారు. ఎలక్ట్రానిక్ కాంటాలు వాడాల్సి ఉండగా.. కొన్ని చోట్ల మాత్రం పాత బాట్లు, రాళ్లతో కూడా తూకం వేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో తూకంలో క్వింటాలుకు కనీసం ఐదు నుంచి పది కిలోల వరకు మోసం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. పంట పెట్టుబడికి విత్తనాల దగ్గరనుంచి ఎరువులు, క్రిమిసంహారక మందుల కోసం కొంత మంది వ్యాపారులు రైతులకు ముందుగానే ఆర్థిక సాయం చేస్తున్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత ఉత్పత్తులను విధిగా తమకే విక్రయించాలంటూ షరతులు విధిస్తున్నారు. దీంతో ఎంత వచ్చినా తప్పని పరిస్థితిలో వీరికే అమ్మాల్సి వస్తోంది. లేదంటే వచ్చే ఏడాది పెట్టుబడులు ఇవ్వరనే కారణంతో సదరు వ్యాపారులకే అమ్ముకుంటున్నారు. రైతుల నుంచి సేకరించిన పత్తిని మార్కెట్లో విక్రయించగా తక్కువ ధర వచ్చిందనే సాకుతో డబ్బులు తగ్గించి ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. తక్కువ మొత్తంలో పత్తి ఉన్న రైతులు అంగళ్లలో, చిరు మార్కెట్లలో విక్రయిస్తున్నారు. వీరికి మరీ తక్కువ ధర చెల్లిస్తున్న వ్యాపారులు నిండా ముంచేస్తున్నారు. మార్కెట్లో పత్తి ధర ఈ ధర క్వింటాకు రూ.5 వేలు దాటిందని.. రానున్న రోజుల్లో రేటు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. లైసెన్సులేని కమీషన్ వ్యాపారులు, ఖరీదుదారులు ఇష్టారాజ్యంగా కొనుగోళ్లు జరుపుతున్నా మార్కెటింగ్, విజిలెన్స్ అధికారులుగాని పట్టించుకున్న పాపాన పోవడంలేదు.



నారేగూడలో వ్యాపారులకు పత్తి విక్రయిస్తున్న రైతులు

పడిపోయిన దిగుబడి..

సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు రావాల్సిన దిగుబడి అతివృష్టి, అనావృష్టి కారణంగా కేవలం 5నుంచి 7 క్వింటాళ్లకే పరిమితమైంది. జిల్లాలో ఈ ఏడాది 46,853 వేల హెక్టార్లలో పత్తిసాగైంది. దిగుబడి అంచనా 83,849 మెట్రిక్ టన్నులు కాగా.. 50– 60 వేల మెట్రిక్ టన్నులకు మించదని అధికారులు, వ్యాపారులు చెబుతున్నారు.

వ్యాపారులే లాభపడ్డారు

సాగుకోసం అప్పులు తెచ్చి పెట్టాం. ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర అందకపోవడంతో తీవ్రంగా నష్టపోయాం. నేను పండించిన 90 క్వింటాళ్ల పత్తిని క్వింటాలుకు రూ.4,100 చొప్పున అమ్మేశా. ప్రస్తుతం ధర పెరగడంతో సుమారు రూ.90 వేల వరకు నష్టపోయా. రెక్కలు ముక్కలు చేసుకుని మేము పంటలు పండిస్తే దళారులు, వ్యాపారులు మాత్రమే లాభపడ్డారు. దీనిపై ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. పత్తి రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

– రంగారెడ్డి, రైతు, గంగ్వార్, బషీరాబాద్ మండలం



చీరలు పంపిణీ చేసిన ఫైట్‌మాస్టర్స్

సాక్షి,హైదరాబాద్: ప్రముఖ ఫైట్‌మాస్టర్స్ రామ్–లక్ష్మణ్‌లు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కృష్ణానగర్‌లోని ప్రొడక్షన్ వర్కర్స్ యూనియన్‌లోని 117 మంది మహిళలకు సోమవారం వారు చీరలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం సందర్భంగా చీరల పంపిణీ వంటి మంచి కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. 250 మంది జూనియర్ మహిళా ఆరిస్టులకు నేడు (మంగళవారం) చీరలు అందించనున్నట్లు వారు తెలిపారు.

ఈ ఏడాది సినిమా పరిశ్రమ మరిన్ని విజయాలతో ముందుకెళ్లాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మహిళా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ లలిత కుమారి, రామ్‌కొండ (స్పెషల్ ఎఫెక్ట్స్) పాల్గొన్నారు.



చీర అందజేస్తున్న రామ్‌లక్ష్మణ్

టి-సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి,హైదరాబాద్: సామాన్యులకు 150కిపైగా ఐటీ ఆధారిత ఆన్‌లైన్ సేవలను మరింత చేరువ చేసేందుకు టి–సేవ కేంద్రాల ఏర్పాటు కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ ఎండీ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో టి–సేవ కేంద్రాలను ప్రాంతాలవారీగా ఏర్పాటు చేసేందుకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. నగదురహిత సేవలు, బిల్లుల చెల్లింపులు, బ్యాంకింగ్, మనీ ట్రాన్స్‌ఫర్, పాన్‌కార్డు, వస్తువుల క్రయ విక్రయాలు, బస్సు, ట్రైన్, ఫ్లైట్ టికెట్ల కొనుగోళ్లు.. ఇలా 150కి పైగా ఆన్‌లైన్ సేవలను ఒకే ప్లాట్‌ఫాం ద్వారా అందించడం లక్ష్యంగా టి–సేవ కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వివరాలకు 8801007277, 9100222132.

టీజీబీలో చోరీకి యత్నం



దొంగలు చోరీకి యత్నించిన తెలంగాణ బ్యాంకు


కన్నం పరిశీలిస్తున్న దృశ్యం


జాగిలంతో పరిశీలిస్తున్న సిబ్బంది

- తెలంగాణ గ్రామీణబ్యాంకుకు కన్నం వేసిన దొంగలు
- తాళాలు పగులగొట్టి క్యాష్ కౌంటర్‌లోకి ప్రవేశం
- లాకర్ తెరిచేందుకు విఫలయత్నం
- సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు
- క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

ఇబ్రహీంపట్నం రూరల్: అందరూ నూతన సంవత్సర వేడుకల్లో నిమగ్నమై ఉండగా దుండగులు బ్యాంకు దోపీడికి యత్నించి విఫలమయ్యారు. తాళాలు పగులగొట్టి క్యాష్ కౌంటర్‌లోకి ప్రవేశించారు. లాకర్ తెరిచేందుకు యత్నించారు. పోలీసులు క్లూస్ టీం, జాగిలాలలో వివరాలు సేకరించారు. ఈ సంఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రాగన్నగూడలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో(టీజీబీ)లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ గోవింద్‌రెడ్డి కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి స్థానికులంతా వేడుకల్లో మునిగిపోయారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దొంగలు నాగార్జునసాగర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు వెనుక ఉన్న గది తాళం, పక్కనే ఉన్న సెక్యూరిటీ గార్డు గది తాళం పగులగొట్టారు. లాకర్ ఉన్న గదికి మనిషి పట్టేంత వీలుగా గోడకు కన్నం వేశారు. అనంతరం బ్యాంకులోకి చొరబడ్డారు. లాకర్ తాళాలు తీసేందుకు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. దీంతో పక్కనే ఉన్న క్యాష్ కౌంటర్ గదిలోకి ప్రవేశించేందుకు వీలుగా మరో తాళం విరగొట్టి లోపలికి వెళ్లారు. క్యాష్ కౌంటర్‌లో ఎంత వెతికినా నయాపైసా దొరకకపోవడంతో వెనుతిరిగినట్లు తెలుస్తోంది. బ్యాంకుకు కన్నం వేసేందుకు, లాకర్ తాళాలు విరగ్గొట్టేందుకు దొంగలు గడ్డపార, సుత్తెను వినియోగించారు. సుత్తెను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.

సీసీ ఫుటేజ్‌లో నిందితుడు

బ్యాంకులోకి ప్రవేశించి క్యాష్ కౌంటర్ వద్ద ఓ వ్యక్తి డబ్బు కోసం వెతికినట్లుగా బ్యాంకులో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీలో కనిపించింది. అయితే, బయట ఇంకెవరైనా ఉన్నారా..? అతడికి ఎంతమంది సహకరించారు..? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అయితే, బ్యాంకులోకి చొరబడిన వ్యక్తి ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాకు చిక్కకుండా ముఖానికి, తలకు గుడ్డ కట్టుకున్నాడు. దుండగులు రెక్కీ నిర్వహించారా.? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. బ్యాంకు చుట్టుప్రక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించే పనిలో పడ్డారు. దొంగ ఒక్కడే దోపీడీకి యత్నించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ తో పరిశీలన

సోమవారం ఉదయం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు ఆదిబట్ల సీఐ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ శ్రీకాంత్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. గోడ కూలగొట్టడానికి వినియోగించిన గడ్డపార, సుత్తెను స్వాధీనం చేసుకున్నారు. తలుపులు, తాళాలపై ఉన్న వేలిముద్రలను పరిశీలించి సేకరించారు. అనంతరం జాగిలం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి దారుణ హత్య

చందానగర్: నల్లగండ్ల హుడా లే ఔట్‌లో నిర్మానుష ప్రదేశంలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సీఐ తిరుపతిరావు కథనం మేరకు గోపన్‌పల్లికి చెందిన జగదీష్ (43) నల్లగండ్ల అపర్ణ గ్రాండ్ అపార్ట్‌మెంట్‌లో లాండ్రీ పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

70 మంది యాచకుల పట్టివేత

హైదరాబాద్: యాచకరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు జైళ్ల శాఖ కంకణం కట్టుకుంది. చంచల్‌గూడలో పురుష, చర్లపల్లిలో మహిళ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో యాచిస్తూ పట్టుబడిన 70 మంది యాచకులను చంచల్‌గూడ ఆనందాశ్రమానికి తరలించారు. అందులో 10 మహిళలు, 60 పురుషులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

గుట్కాలు తరలిస్తున్న వాహనం సీజ్

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): నిషేధిత గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్న ఓ వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం నుంచి గోదావరిఖని ప్రాంతానికి గుట్కా సంచులతో వెళ్తున్న ఐషర్ వాహనం శంషాబాద్ మండలంలోని తొండుపల్లి వద్ద ఆగింది. పక్కా సమాచారంతో ఎస్ఓటీ, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా ఆదివారం అర్ధరాత్రి వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో ఎంకే కంపెనీ పేరుతో ఉన్న 200 గుట్కా ప్యాకెట్ సంచులను గుర్తించారు. ఈమేరకు వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

200 ప్యాకెట్లు స్వాధీనం

ముద్దాయిపేటలో పైపుల చోరీ

యాలాల(తాండూరు): మండల పరిధిలోని ముద్దాయిపేటలో గుర్తుతెలియని వ్యక్తులు పైపులు అపహరించారు. ఈ సంఘటన సోమవారం వెలుగు చూసింది. సర్పంచ్ బిచ్చన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దాయిపేట అనుబంధ తొప్పెర్లగడ్డ తండాకు తాగునీటి పైప్‌లైన్ వేసేందుకు గతేడాది రూ. 30 వేలు విలువ చేసే దాదాపు 200 మీటర్ల పొడువున్న ప్లాస్టిక్ పైపులను కొనుగోలు చేసి గ్రామ బస్టాండ్ సమీపంలో ఉంచారు. అయితే, ఆదివారం రాత్రి స్థానిక యువకులు, గ్రామస్తులు నూతన సంవత్సర వేడుకల్లో నిమగ్నమయ్యారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పైపులను భారీ వాహనంలో తరలించుకుపోయారు. భారీ బరువున్న పైపుల బండిల్‌ను దాదాపు 8 నుంచి 10 మంది అయితేనే పైకి లేచే అవకాశం ఉందని సర్పంచ్ తెలిపారు. మరో చిన్న బండిల్ అలాగే ఉంది. దుండగులు పైపులను బొలేరో వాహనంలో తాండూరు వైపు తరలించనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్పంచ్ బిచ్చన్నగౌడ్ సోమవారం యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తులో ఉంది.


దొంగలు చోరీ చేయగా మిగిలిన పైపులు

డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

రాజేంద్రనగర్: స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 103 కేసులు నమోదు చేశారు. సీఐ ఆశోక్ ఆరాంఘర్ చౌరస్తా, అత్తాపూర్ ఈశ్వర్ థియేటర్, మొయినాబాద్ రోడ్డులో తనిఖీలు చేశారు. ఆకస్మికంగా బండ్లగూడ, సాయిబాబానగర్, శివరాంపల్లి రోడ్లపై తనిఖీలు చేపట్టారు. 27 కార్లు, నాలుగు లారీలు, 63 ద్విచక్ర వాహనాలు, తొమ్మిది ఆటోలను సీజ్ చేసి 103 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్ తెలిపారు. ముందస్తు జాగ్రత్తల నేపథ్యంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోలేదని ఆయన అన్నారు.

తాండూరు రూరల్: కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రేణుకా రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ఠాణా పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయగా ఐదుగురు పట్టుబడ్డారని చెప్పారు. ఈమేరకు వారిపై కేసు నమోదు చేశామన్నారు.

శంషాబాద్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 41 కేసులు నమోదు చేశారు. రాళ్లగూడ, ట్రైడెంట్ ఆస్పత్రి, తొండిపల్లి వద్ద నిర్వహించిన తనిఖీల్లో 21 కార్లు, 17 ద్విచక్రవాహనాలు, మూడు డీసీఎం వాహనాలు నడిపిస్తున్న 41 మంది మద్యం మత్తులో పట్టుబడ్డారు. ఈమేరకు వారిపై కేసులు నమోదు చేశారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

రాజేంద్రనగర్: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతిచెందిన ఘటనలు నార్సింగి ఠాణా పరిధిలో సోమవారం చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్షాకోట్ శాంతినగర్‌లో కొత్తగా రెండు అంతస్తుల నిర్మాణాన్ని నిర్మించారు. ఈ భవనానికి మహ్మద్ యూసుఫ్(35)సోమవారం ఉదయం రంగులు వేస్తున్నాడు. ఈక్రమంలో అతడు రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో సంఘటనలో...

సున్నం బస్తాలను లోడ్ చేస్తున్న ఓ కూలీ కుప్పకూలి మృతి చెందాడు. వివరాలు.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వెంకటప్ప(55) నార్సింగి ప్రాంతంలో కూలీగా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం అతడు ఓ వాహనంలోంచి సున్నం లోడ్‌ను దించుతుండగా కుప్పకూలిపోయాడు. దీంతో తోటి కార్మికులు అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'వేడుకల'కు వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

36 తులాల బంగారం, నగదు చోరీ

రాజేంద్రనగర్: కుటుంబీకులు ఇంటికి తాళం వేసి న్యూ ఇయర్ వేడుకలకు వెళ్లి వచ్చే సరికి దుండగులు ఇల్లు గుల్ల చేశారు. 36 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ. 3 వేల నగదును అపహరించారు. ఈ సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు.. పుప్పాలగూడ తులీప్ గార్డెన్ ప్లాట్ నెంబర్ 22లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కేశినేని శివప్రసాద్ తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో శివప్రసాద్ ఇంటికి తాళం వేసి న్యూ ఇయర్ వేడుకలకు కుటంబీకులతో కలిసి వెళ్లాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో తిరిగి వచ్చి ఇంట్లో నిద్రించారు. ఉదయం లేచి చూడగా బీరువా తెరిచి ఉండడంతో పాటు వెనుకభాగంలో వంటగది తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో దాచి ఉంచిన 36 తులాల బంగారు ఆభరణాలు, రూ. 3 వేల నగదు కనిపించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. వేడుకలకు వెళ్లొచ్చేసరికి దుండగులు చోరీ చేసి ఉండొచ్చని బాధితుడు అనుమానం వ్యక్తం చేశాడు. ఈమేరకు కేసు దర్యాప్తులో ఉంది.

ప్రాజెక్టులో త్రుటిలో తప్పిన ప్రమాదం

కోట్‌పల్లిలో మునిగిపోతున్న ఇద్దరిని రక్షించిన సేఫ్టీగార్డ్స్


యువకుడిని ఒడ్డుకు చేరుస్తున్న సేఫ్టీగార్డ్స్

ధారూరు(వికారాబాద్): కోట్‌పల్లి ప్రాజెక్టులో త్రుటిలో ప్రమాదం తప్పింది. నీటిలో మునిగిపోతున్న ఇద్దరిని సేఫ్టీగార్డ్స్ రక్షించారు. ఇద్దరు యువకులు నీటిలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా గమనించిన సేఫ్టీ గార్డ్స్ వారిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. అయితే, సేఫ్టీగార్డ్స్, బ్లూకోర్టు పోలీసుల కళ్లుగప్పి ప్రాజెక్టులో ఈత కొట్టేందుకు సదరు యువకులు యత్నించారు. లోపలికి కొద్దిదూరం వెళ్లగానే ప్రమాదవశాత్తు నీటమునిగి పోయారు.

వికారాబాద్ | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.5°/14.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8


బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



ఈ వారం వ్యవసాయ సూచనలు

శనగ



రబీలో విత్తన శనగ పంటలో ఎండుతెగులు, కాయతొలుచు పురుగు ఉధృతిని గమనించడమైనది.

శనగపచ్చ పురుగు

- ఈ పురుగు మొగ్గ పూత, పిందె దశల్లో ఎక్కువగా ఆశిస్తుంది.
- తల్లిపురుగు లేత చిగుళ్లపై, పూమొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపు రంగు గుడ్లు పెడుతుంది. నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తరువాత దశలో మొగ్గల్ని తొలచి కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయకి గుండ్రని రంధ్రాలు కనిపిస్తాయి.
- ఈ పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎండుతెగులు

ఈ పురుగు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. మొక్కన్ని దశల్లోనూ వ్యాపించినా కాయ దశలో ఎక్కువగా ప్రభావితమవుతంది.

- తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి, పసుపు రంగులోకి మారి రాలిపోవును. తెగులు వచ్చిన మొక్కలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా చనిపోతాయి.
- ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును కలిపి మొక్కల మొదళ్లు తడిచే విధంగా తెగులు ఆశించిన మొక్కలు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయాలి.

మిరప



పూత పురుగు

ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న మిరప పంటకు పూత పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు సమాచారం ఉంది. కావున ముందస్తుగానే దీనిని గమనించుకుని నివారణ చర్యలు చేపట్టాలి.

- పూత, పూమొగ్గలపై గుడ్లు పొదగబడి, బయటకు వచ్చిన అతి చిన్న లార్వాలు పూలలోని అండాశయాన్ని తొలిచి తినడం వల్ల అండాశయం తెల్లగా మారి ఉబ్బుతుంది. పూ మొగ్గలు విచ్చుకోక రాలిపోతాయి.
- పిందె దశలో కాయలు గిడసబారి, గింజలు లేకుండా త్వరాగా పండుబారి కాయలు కొంకర్లు తిరిగి పూత, కాత విపరీతంగా రాలుతుంది.
- దీనిన నివారణకు పూత దశలో 5 శాతం వేపగింజల కషాయం లేదా 5 మి.లీ. (1500 పీపీఎం) వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే 1.25 మి.లీ. ట్రైజోఫాస్ పిచికారీ చేసి, వారం రోజుల ర్వాత క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కొమ్మఎండు, కాయకుళ్లు తెగులు

- ఈ తెగులు ఆశించడం వల్ల ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొమ్మలపై నుంచి కిందకు ఎండుతాయి.
- పండు కాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి.
- ఈ తెగులు నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200 మి.లీ. లేదా డైఫెన్‌కొనజోల్ 100 మి.లీ. లేదా 200 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ లేదా 500 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 5 శాతం పైరక్లోస్ట్రోబిన్ + మిటిరమ్ 55 శాతం (క్యాబియో టాప్ 600 గ్రా.) పూత సమయంలో కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి.

వరి



చలికాలంలో వరి నారుమళ్ల యాజమాన్యం

ప్రస్తుతం ఎదుగుతున్న దశలో ఉన్న వరి నారుమళ్లను చలి నుంచి సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చలి వల్ల నారు ఎదుగుదల లోపించడం సర్వ సాధారణం. చలి నుంచి కాపాడడానికి నారు మడులను పలుచని పాలిథీన్ పట్టాతో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడిపై నుంచి రాత్రి వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేస్తే వేడి వల్ల నారు త్వరగా 3–4 వారాల్లో 3–4 ఆకులు తొడిగి నాట్లు వేయడానికి అనుకూలంగా ఉటుంది.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాగేశ్వర్ తదితరులు

హైదరాబాద్: దోమలగూడలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) 2018 నూతన సంవత్సర డైరీ, క్యాలండర్, ఉద్యోగ దర్శినిని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న బడి బాగుపడితేనే ఓట్లు పడతాయనే విధంగా చర్చలు సాగాలన్నారు. ఎస్‌టీఎఫ్ఐ ఉపాధ్యక్షుడు నాగటి నారాయణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధానాలను అవలంబిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ రంగానికి ఊతమిచ్చే విధంగా చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రాములు, ప్రధాన కార్యదర్శి చావ రవి, ఎస్‌టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎం. సంయుక్త, టీఎస్‌యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, పత్రికా ఎడిటర్ పి.మాణిక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు టి.లక్ష్మారెడ్డి, ఎం.దేవదాసు, ఎం.ఆంజనేయులు, వివిధ జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



చెట్ల పొదల్లో ట్రాన్స్‌ఫార్మర్



నవాబుపేట: మండలంలోని గొల్లగూడలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చెట్లపొదలు పూర్తిగా కప్పేశాయి. గాలి వీచినప్పుడు అవి తీగలకు తగిలి ఫీజు ఎగిరిపోతోంది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. సమస్య పరిష్కరించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

ఇష్టారీతిగా 'భగీరథ' గుంతలు

- ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణంపై ఆరోపణలు
- పాఠశాల ఆవరణలో గుంతల తవ్వకం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

మర్పల్లి:

ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పథకం కింద ఓహెచ్‌ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ కోసం తవ్విన గుంతలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇష్టారీతిలో తవ్వడంతో స్థానిక విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బూచన్‌పల్లిలో 40 వేల లీటర్ల సామర్థ్యం గల రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులు ఉన్నాయి. ట్యాంకులు ఎత్తు ప్రదేశంలో నిర్మిస్తే ప్రతి ఇంటికీ తాగునీరు వస్తుంది. బూచన్‌పల్లిలో ప్రస్తుతం ఉన్న ట్యాంకులు దిగువన ఉండడంతో ఇంత వరకు 3 కాలనీలకు తాగునీరు సరఫరా చేసిన దాఖలులేవు. ఆ కాలనీల వారు తమ సొంత డబ్బు పెట్టుకుని బోర్లు వేసుకుని తాగునీటిని సరఫరా చేసుకుంటున్నారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామానికి రెండు ట్యాంకులు మంజూరయ్యాయి. ట్యాంకులు నిర్మించేందుకు ఎత్తు ప్రదేశంలోని ప్రభుత్వ భూమి ఉపయోగకరంగా ఉన్నా సదర్ కాంట్రాక్టర్ ప్రభుత్వ స్థలంలో కాకుండా వేరే స్థలంలో వీటిని నిర్మించేందుకు పూనుకున్నారు. దీనికి సదరు అధికారులు కాంట్రాక్టర్‌కు వత్తాస్ పలికి ఇంతకు ముందు పాఠశాల ఆవరణలో నిర్మించిన ట్యాంకుకు 100 గజాల సమీపంలో 3వ ట్యాంకును నిర్మించడంతో ఎత్తు ప్రదేశంలో ఇండ్లు నిర్మించుకున్న కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో ట్యాంకు నిర్మించి, అన్ని కాలనీలకు తాగునీరు వచ్చేలా ప్రభుత్వ ఖాళీ స్థలంలో ట్యాంకు నిర్మించేందుకు తగిన చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో పిల్లర్ల కోసం తవ్విన గుంతలు

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు



జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎంపీడీఓ సత్తయ్య

అనంతగిరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతారెడ్డికి వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య సోమవారం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో విశ్వంపంతులు ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న రాఘవన్ నాయక్

కొటాలగూడెం సర్పంచ్

జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి మండలంలోని కొటాలగుడెం సర్పంచ్ రాఘవన్‌నాయక్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని ఆమె నివాసంలో మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

న్యూస్ బాక్స్

ఎన్నికల హామీలు నెరవేర్చిన సీఎం: ఎంపీపీ



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ తదితరులు

మర్పల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నారని ఎంపీపీ సుమిత్రమ్మ అన్నారు. మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు శోభా రాణి, మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ రామేశ్వర్‌తో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తానని రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. రైతుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే విద్యుత్ సరఫరాలో ఎలాంటి కోతలు లేకుండా చేశారన్నారు. మిషన్ భగీరథ పనులు పూర్తికాగానే ప్రతి ఇంటికీ తాగునీరు రానుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల చైర్మన్ సంజీవరెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు అశోక్, దేవదాస్, అలీం, మశ్చందర్ రైతులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ కృషి

మోమిన్‌పేట:

సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ కృషి చేశారని మాజీ సర్పంచ్ శ్రీరాములు అన్నారు. ఏన్కతలలో నిత్య మాల కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తలాడ్కానంద్, మల్లేశం, మాజీ సర్పంచ్ అనంతయ్య, నాయకులు నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పోచయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

లోకల్ వాయిస్

కొనుగోలు గడువు పెంచాలి



నవాబుపేట: ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మక్కల కొనుగోళ్ల గడువును పెంచాలి. ఇప్పటికీ చాలామంది రైతుల వద్ద మక్కల నిల్వలు ఉన్నాయి. గడువు పెంచక పోతే రైతులు దళారుల వద్ద విక్రయించి నష్టపోతారు. ఇష్టారీతిలో ధర పెడతారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి గడువును పెంచాలి.

- నర్సింలు, మాజీ ఎంపీపీ, నవాబుపేట

సీసీ రోడ్డు వేయరా?




నవాబుపేట: మండల కేంద్రం నుంచి ఎత్‌రాజ్‌పల్లి వరకు సీసీ రోడ్డు మంజూరైంది. దీని కోసం పాత బీటీ రోడ్డను మరమ్మతుల్లో భాగంగా పూర్తిగా తీసేసి రెండు నెలలైంది. కానీ ఇంత వరకు సీసీ రోడ్డు వేయడంలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సీసీ రోడ్డు వెంటనే వేయాలి.

- నర్సింలు, యావాపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

చదువుకోవడం ఇష్టం లేక..

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



బావిలో..

శ్రీలక్ష్మి మృతదేహం

తాండూరు రూరల్:

చదువుకోవడం ఇష్టంలేక ఓ ఇంటర్ విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. తాం డూరు మండలం ఉద్దాండపూర్ అనుబంధ మైసమ్మతండాలో సోమవారం ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కరన్‌కోట్ ఎస్‌ఐ రేణుకారెడ్డి కథనం ప్రకారం.. తండాకు చెందిన శంకర్, హన్యాబాయి దంపతుల కూతురు శ్రీలక్ష్మి(17) తాండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతుంది. తండ్రి శంకర్ హైదరాబాద్‌లో.. తల్లి హన్యాబాయి ముంబైకి వలస వెళ్లి కూలీ పనులు చేస్తున్నారు. బాలిక తండాలోనే నానమ్మ శాంతాబాయి వద్ద ఉంటూ చదువుకుంటుంది. అయితే, కొంతకాలంగా శ్రీలక్ష్మి కళాశాలకు సరిగా పోవడంలేదు. దీంతో నానమ్మ శాంతాబాయి కాలేజీకి వెళ్లాలని మందలించింది. దీంతో మనస్తాపం చెందిన ఆమె గత నెల 29న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం కుటుంబీకులు గాలించినా ఆచూకీ లభించలేదు. అయితే, సోమవారం ఉద్దాండపూర్ శివారులోని ఓ బావిలో శ్రీలక్ష్మి మృతదేహం కనిపించింది. సోమవారం తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతురాలి తల్లి హన్యాబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చదువుకోవడం ఇష్టం లేకే శ్రీలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబీకులు తెలిపారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



వికారాబాద్ అర్బన్: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



బంట్వారం: సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న లక్ష్మారెడ్డి

వికారాబాద్ అర్బన్: రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి అన్నారు. నిరంతర విద్యుత్ ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు ముఖ్యమంత్రి అపూర్వమైన కానుక అందించారన్నారు. విద్యుత్ కాంతులతో బంగారు తెలంగాణ లక్ష్యసిద్ధి ప్రాప్తిస్తుందన్నారు. రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు నీరందిస్తున్నారన్నారు. సమైక్య రాష్ట్ర పాలనలో తీవ్రమైన విద్యాత్ కొరత వల్ల గంటల విద్యుత్ కొరతతో సతమతమయ్యామన్నారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్ మాట్లాడుతూ నేడు యావత్ దేశం గర్వించేలా తెలంగాణలో 24 గంటల కరెంటు సరఫరా అవుతుందన్నారు. ప్రభుత్వం నిబద్ధతతో, కార్యదీక్షతో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజమల్లయ్య, సీనియర్ నాయకులు రాంరెడ్డి, నర్సింలు, వెంకటయ్య, దత్తు, శంకర్, గోపాల్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు(వికారాబాద్): మండల కేం ద్రంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ప్రధా న కార్యదర్శి అంజయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, సర్పంచ్‌లు అవుసుపల్లి లక్ష్మి, గోపాల్, స్వరూప, ఉప సర్పంచ్ ఇబ్రాహిం, నాయకులు రాములు, యాత్రాగౌడ్, ఏ.అంజయ్య, చిన్నయ్యగౌడ్, పోటరీ చెన్న య్య, లక్ష్మయ్య, వెంకటయ్య, జాన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం(వికారాబాద్): 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా నేపథ్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి టీఆర్‌ఎస్ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చై ర్మన్ కే.లక్ష్మారెడ్డి, నాయకులు మల్లారె డ్డి, పంది వెంకటయ్య, ప్రభాకర్‌యాద వ్, ప్రవీణ్‌కుమార్, రహీం, ఖాజా పాష, మౌలానా, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతుని దర్శనంలో 30 వేలమంది భక్తులు

అనంతగిరి(వికారాబాద్): నూతన సంవత్సరం సందర్భంగా అనంతగిరి పద్మనాభస్వామిని సుమారు 30వేల మంది భక్తులు సోమవారం దర్శించుకున్నారని ఆలయ ఈఓ శేఖర్‌గౌడ్ తెలిపారు. భక్తులకు ధర్మదర్శానికి 3గంటలు, ప్రత్యేక దర్శానానికి గంటన్నరకు పైగా సమయం పట్టిందని ఆయన అన్నారు. భక్తులు కుటుంబసభ్యులతో, స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింలు దర్శించుకున్నారు.

కాదంటే..కుదరదు..!

- అర్హమైన ఫిర్యాదులన్నీ ఎఫ్‌ఐఆర్ కావాల్సిందే
- సీసీఎస్ ఆధీనంలో పని ప్రారంభించిన సీఎంసీ
- నమోదులో నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు
- సిటీ బాధితులే సంప్రదించాలి



సాక్షి, హైదరాబాద్: ఏదైనా నేరం బారినపడిన బాధితులు అప్పుడు ఎంత బాధపడతారో... కేసు నమోదులో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే అంతకంటే ఎక్కువ బాధపడతారు. ఇలాంటి సందర్భాల్లో బాధితులకు పోలీసు విభాగం పైనే వ్యతిరేక భావం ఏర్పడుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు అమలవుతున్నప్పటికీ ఇలాంటి బాధితులు ఉన్నారని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాగ్నిజబుల్ అఫెన్సుల్లో పోలీసులకు అందే ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఎఫ్‌ఐఆర్ (ప్రాథమిక సమాచార నివేదిక) నమోదు చేయాలంటూ నగర ఇన్‌చార్జి కమిషనర్ వీవీ శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకుగాను బాధితులకు బాసటగా నగర నేర పరిశోధన విభాగం (సీసీఎస్) కేంద్రంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ మానిటరింగ్ సెల్ (సీఎంసీ) సోమవారం నుంచి పని ప్రారంభించింది. కేవలం నగర కమిషనరేట్ పరిధికి చెందిన బాధితులు మాత్రమే సంప్రదించాలని, ఇబ్బందులు, సమస్యలపై తొలుత ఠాణాల్లో ఫిర్యాదులు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు.

పెండింగ్ భయంతోనే అధికం...

ఓ బాధితుడు పోలీసులకు ఆశ్రయించి ఎలాంటి ఫిర్యాదు చేసినా దానిని జీడీ ఎంట్రీ చేసి... తప్పనిసరిగా సీఆర్‌పీసీ (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్)లోని 154వ సెక్షన్ ప్రకారం ఎఫ్‌ఐఆర్‌గా రిజిస్టర్ చేయాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో, నాన్–కాగ్నిజబుల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదుల్లో మాత్రం దీనికి న్యాయపరమైన సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం పోలీసులు మాత్రం దీన్ని పూర్తిగా అమలు చేయట్లేదు. కొన్ని కేసులు త్వరగా పరిష్కారం కావనే ఉద్దేశంతో, మరికొన్నింటిలో అధికారులు నిర్లక్ష్యం, 'స్వలాభం' కారణాలతోనూ ఫిర్యాదులను తొక్కిపెడుతున్నారు. మరోపక్క పోలీసు స్టేషన్ల పనితీరుకు సంబంధించి నిత్యం ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తుంటారు. ఈ సమీక్షల సందర్భంలో యూఐగా ఉన్న పెండింగ్ కేసులు ఎక్కువగా కనిపిస్తే హెచ్చరికలు తప్పవు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పనితీరుకు ఉన్న కొలబద్దల్లో పెండెన్సీ తగ్గించడం కూడా ఒకటి. అవి తగ్గకుంటే ఒక్కోసారి మెమోలు కూడా తప్పవు. ఈ భయాల నేపథ్యంలోనే చాలా వరకు పరిష్కారం కావని భావించిన కేసులను పోలీసుస్టేషన్‌లో జీడీ ఎంట్రీలతో సరిపెడుతూ హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, భారీ దొంగతనాల తదితర తీవ్ర నేరాలను మాత్రమే రిజిస్టర్ చేస్తుంటారు. దీని వల్ల గణాంకాల్లో పెండింగ్ కేసుల తక్కువగా కనిపిస్తుంటాయి. కేవలం పరిష్కారం కావని భావించిన కేసుల్లో మాత్రమే కాదు... కొన్ని హైప్రొఫైల్ ఫిర్యాదుల విషయంలోనూ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయరు. బాధితులు ఆరోపణలు చేసింది సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వారిపైన అయితే కేసు నమోదుకు మీనమేషాలు లెక్కిస్తారు.

ఇకపై కచ్చితంగా ఎఫ్‌ఐఆర్...

ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న సిటీ పోలీసు ఉన్నతాధికారులు ఠాణాకు వచ్చే వాటిలో అర్హమైన ఫిర్యాదులన్నీ ఎఫ్‌ఐఆర్ కావల్సిందేనని స్పష్టం చేశారు. ఫిర్యాదులు, కేసుల నమోదులో పారదర్శకత కోసం సీఎంసీని ఏర్పాటు చేసింది. సీసీఎస్ కేంద్రంగా పని చేసే దీనికి ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వం వహిస్తున్నారు. పోలీసుస్టేషన్లలో కేసుల నమోదుకు సంబంధించి ఇబ్బందులు ఎదురైన బాధితులు నేరుగా ఈ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఇక్కడి సిబ్బంది ఆ ఠాణా అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటూ న్యాయం జరిగేలా చూస్తారు. సదరు ఫిర్యాదు ఏ కారణంగా ఎఫ్‌ఐఆర్ కాలేదు? అందుకు కారణాలు ఏంటి? తదితరాలను ఆరా తీస్తారు. అర్హమైన కేసుల్లో వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఆ కేసుల దర్యాప్తునూ స్వయంగా పర్యవేక్షిస్తుంటారు. అవసరమైతే నేరుగా సీసీఎస్ అధికారులే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారు. ఫిర్యాదుల్ని కేసులుగా నమోదు చేయడంలో స్టేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తేలితే ఉన్నతాధికారులకు నివేదిస్తారు. దీని ఆధారంగా బాధ్యులకు తాఖీదులు ఇవ్వడంతో పాటు ఇతర చర్యలు తీసుకోనున్నారు. ఈ సీఎంసీని నగర పోలీసు విభాగం సిటీ ప్రజలకు న్యూ ఇయర్ గిఫ్ట్‌గా అందించింది.

ముందు ఠాణాలకు వెళ్లాల్సిందే...

ఈ సీఎంసీ కేవలం నగర కమిషనరేట్ పరిధిలో ఉన్న 60 ఠాణాల పరిధికి సంబంధించింది. ఇక్కడి బాధితులు సైతం నేరుగా దీనిని ఆశ్రయించే ఆస్కారం లేదు. తొలుత సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఆపై సదరు కంప్లైంట్‌పై విచారణ జరగకపోయినా, ఎఫ్‌ఐఆర్ నమోదు కాకపోయినా సీఎంసీకి రావాలి. ప్రస్తుతం దీనికి సీసీఎస్ స్పెషల్ టీమ్–2 ఏసీపీ సీహెచ్‌వై శ్రీనివాస్‌కుమార్ నేతృత్వం వహిస్తున్నారు. ఎఫ్‌ఐఆర్‌కు సంబంధించిన అంశాలు తప్ప ఇతర వాటిని సీఎంసీ పర్యవేక్షించదు. అసెంబ్లీ సమీపంలో ఉన్న సీసీఎస్ ఆధీనంలోని దీని కార్యాలయం అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది.

సీఎంసీ సెల్: 9490157512
ఫోన్స్: 040–23260720/27852041
ఈ–మెయిల్‌ఐడీ:(cmcdd@hyd.trpolice.gov.in)



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.


సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..



ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో ‘తేనెశుద్ధి’

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతోపాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనులకు కిలోకు రూ.140

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.



బషీరాబాద్: బస్టాండ్‌లో అనాథలకు దుప్పట్లు, పండ్లు అందజేస్తున్న ఎస్‌ఐ లక్ష్మయ్య



బషీరాబాద్: వృద్ధుడికి పండ్లు, దుప్పటి ఇస్తున్న ఎస్‌ఐ

సేవలోనే సంతృప్తి

వికారాబాద్ డీఎస్పీ శిరీష

అనంతగిరి: సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనే ఆనందం ఉందని వికారాబాద్ డీఎస్పీ శిరీష తెలిపారు. వికారాబాద్‌లో సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బందితో కలిసి వికారాబాద్ మండలంలోని యజ్ఞ అనాథాశ్రమంలో విద్యార్థులకు బూట్లు, కొంపల్లి సమీపంలోని వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. సమాజ సేవ చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటిస్తూ నేరాల అదుపునకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతోనే నేరాలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట సీఐలు వెంకట్రామయ్య, ఉపేందర్, శ్రీనివాస్, మహిళా పీఎస్ సీఐ నిర్మల, ఎస్‌ఐలు సురేశ్, రవికుమార్, సంతోశ్, శేఖర్‌గౌడ్, ఏడుకొండలు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



యాలాల: దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి

పోలీసుల సేవా నిరతి

- నూతన సంవత్సరం సందర్భంగా సిబ్బంది సేవా కార్యక్రమాలు
- జిల్లావ్యాప్తంగా ఆస్పత్రులు, అనాథాశ్రమాల్లో కొత్త ఏడాది సంబరాలు

అనంతగిరి (వికారాబాద్):

ఎస్పీ అన్నపూర్ణ ఆదేశానుసారం పోలీసు అధికారులు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నూతన సంవత్సర వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లలో ప్రయాణికులు, అనాథాశ్రమంలో పిల్లలకు మిఠాయిలు, చాక్లెట్స్, బూట్లు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, శిశుగృహాలలో చిన్నపిల్లలతో సరదాగా గడపం.. ఆశ్రమాల్లో వృద్ధులకు దుప్పట్లు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవాల కార్యక్రమాలు పోలీస్ సిబ్బంది చేశారు.

శిశుగృహంలో తాండూరు పోలీసుల వేడుకలు

తాండూరు టౌన్ : నూతన సంవత్సరం సందర్భంగా తాండూరు డివిజన్ పోలీసులు స్థానిక శిశుగృహ చిన్నారులు, జిల్లా ఆస్పత్రి రోగుల మధ్య సంబరాలు జరుపుకున్నారు. తాండూరు డీఎస్పీ రామచంద్రుడు, డివిజన్ పోలీసు అధికారులు సోమవారం శిశుగృహలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేశారు. వారికి దుస్తులు, ఆట వస్తువులు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో తాండూరు రూరల్ సీఐ సైదిరెడ్డి, ఎస్సైలు రేణుకారెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బషీరాబాద్: పోలీసులు అంటే మానవత్వం, మంచితనం, క్రమశిక్షణ కలిగిన వ్యక్తులని చాటి చెప్పారు. నూతన సంవత్రం సందర్భంగా బషీరాబాద్‌లో డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐ, తదితర అధికారులు సోమవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం బషీరాబాద్ ఎస్‌ఐ లక్ష్మయ్య తన సొంత డబ్బులతో 10మంది అనాథలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ దగ్గర ఉంటున్న వారికి పండ్లను అందించారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

యాలాల: కొత్త సంవత్సరం రోజు యాలాల పోలీసులు అనాథలు, పేదలకు దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డితో పాటు సిబ్బంది తాండూరుతో పాటు యాలాలలో దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. కొత్త సంవత్సరం రోజు పూల బోకెలు, ఇతర వాటితో డబ్బును దుబారా చేయకుండా తమవంతుగా పేదలకు సహాయ పడాలని ఎస్పీ సూచించడంతో ఈ పంపిణీ చేశామని ఎస్‌ఐ తెలిపారు.



తాండూరు టౌన్: శిశుగృహలో చిన్నారులతో డీఎస్పీ, పోలీసు అధికారులు



అనంతగిరి: యజ్ఞ ఆశ్రమంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ, సీఐలు



పరిగి: విధుల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న పోలీసులు

స్వచ్ఛతకు ప్రతిజ్ఞ


సాక్షి, హైదరాబాద్: కొత్త ఏడాది సందర్భంగా సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన, అడిషనల్ కమిషనర్లు రవికిరణ్, జయరాజ్ కెన్నెడి, భాస్కరాచారి, చీఫ్ ఇంజినీర్ సురేశ్‌కుమార్, చీఫ్ సిటీప్లానర్ దేవేందర్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్ (పరిపాలన) శంకరయ్యతో పాటు పలువురు స్వచ్ఛ నగరం కోసం ప్రతిజ్ఞ చేశారు. హైదరాబాద్‌ను స్వచ్ఛ ర్యాంకింగ్‌లలో మొదటి స్థానంలో నిలిపేందుకు 'నేను మారు తాను' శీర్షికన పది అంశాలతో ప్రతిజ్ఞ చేశారు.



అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

సమీక్ష సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీ సీఈఓ జె.రాజేశ్వర్‌రెడ్డితోపాటు వికారాబాద్ జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులపై ఆరా తీసిన ఆయన.. వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. ముఖ్యంగా స్వచ్ఛతకు దోహదం చేసే అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, బీటీ రోడ్ల నిర్మాణాల పురోగతిపై చర్చించారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద



పది శాతం మ్యాచింగ్ నిధులతో చేపడుతున్న పనుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. రంగారెడ్డి జిల్లాలో రూ.29 కోట్లు, వికారాబాద్ జిల్లాలో రూ.21 కోట్లు అందుబాటులో ఉన్న దృష్ట్యా పనుల్లో నాణ్యతను పాటించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్, ఆర్అండ్‌బీ, ఎస్సీలు హన్మంత్రావు, రమేష్ బాబు, ఈఈలు మోహన్రావు, సురేష్ చంద్రారెడ్డి, డీఆర్‌డీఓలు ప్రశాంత్‌కుమార్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.


అనంతగిరి: బుగ్గలో దర్శనం కోస బారులు తీరిన భక్తులు


అనంతగిరి: పుష్కరిణి మార్గంలో భక్తుల రాకపోకలు


అనంతగిరి: వాహనదారులు, ప్రయాణికుల రాకపోకలతో కిక్కిరిసిన దృశ్యం

భక్తులతో ఆలయాలు కిటకిట


తాండూరు రూరల్: భూకైలాస్‌లో పూజలందుకుంటున్న శివుడు

నూతన సంవత్సరం సందర్భంగా తాండూరు మండలం అంతారంతండాలోని భూకైలాస్‌లో జ్యోతిర్లింగ ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహబూబ్‌నగర్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నీళ్లలో నుంచి వెళ్లి శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా భూకైలాస్‌కు జాతర కళ సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ వాసు పవార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దోమ మండలం మైలారం గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మండల పరిధిలోని పలు గ్రామాలతో కుల్కచర్ల, పరిగి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులు, పర్యాటకులతో అనంతగిరి జనారణ్యంగా మారింది. తెల్లవారుజామునే చల్లటి వాతావరణంలో అనంతగిరికి విచ్చేశారు. అనంత పద్మనాభస్వామి ఆలయంలో భక్తుల తాకిడి పెరగడం క్యూ లైన్లు నిండిపోయాయి. ప్రత్యేక దర్శనం క్యూలు కూడా నిండాయి. దర్శనాంతరం భక్తులు ఆలయ పరిసరాల్లో కలియ తిరిగారు. మధ్యాహ్నం సామూహిక భోజనాలు చేస్తూ అరణ్యంలో సరదాగా గడిపారు. భక్తుల రాకతో ఆలయ సమీపంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కూడా భక్తులు, పర్యాటకులు దర్శించుకున్నారు.

- తాండూరు రూరల్/దోమ/అనంతగిరి (వికారాబాద్):


అనంతగిరి: ఆలయ ఆవరణలో భక్తులు


దోమ: మైలారంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


అనంతగిరి: పద్మనాభుడిని దర్శించుకుంటున్న భక్తులు


అనంతగిరి: గుట్టలో వన భోజనాలు చేస్తున్న ఓ కుటుంబం


కొడంగల్: వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


అనంతగిరి: టూరిజం కేంద్రం మైదానంలో సేదతీరుతున్న ఓ కుటుంబం


దోమ: జాతరలో కొనుగోలు చేస్తున్న ప్రజలు


దోమ: నులుపు రాయిపై నాణెం నిలబెడుతున్న భక్తులు


తాండూరు రూరల్: అంతారంతండా భూకైలాస్ ఆలయ పరిసరాలు

వీరశైవ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

తాండూరు: తాండూరు వీరశైవ యువజన సంఘం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. తాండూరు పట్టణంలోని భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శెట్టి అమిత్ ఆధ్వర్యంలో తాండూరు ఎస్సైలు ఎంఎస్‌రెడ్డి, వెంకటేష్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ వీర శైవులు ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లింగదల్లి రవికుమార్, వీరశైవ సమాజం ప్రతినిధులు శాంతుకుమార్, యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు పటేల్ ప్రవీణ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదం వల్లే దేశం వెనుకబాటు

ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజి



మోమిన్‌పేటలోని ఏన్కతలలో మాట్లాడుతున్న పెద్ది

మోమిన్‌పేట(వికారాబాద్): మనువాదం వల్లే దేశం వెనుకబాటుకు గురైందని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజి పేర్కొన్నారు. మండలంలోని ఏన్కతలలో 1818లో మహారాష్ట్రలో పేశ్వాలపై మహర్ల విజయ దివాస్‌ను పురస్కరించుకుని సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమానత్వపు భారతంలో కులాల పేరుతో మనుశాస్త్ర ధర్మం చిచ్చుపెట్టిందన్నారు. పేశ్వాలపై మహర్ల విజయం మనువాదన్ని సవాలు చేసిందని, యుద్ధంలో నైపుణ్యం తమలో కూడా ఉందని నిరూపించిందన్నారు. ఆ రోజును అంబేడ్కర్ ఆధ్వర్యంలో శౌర్య దివాస్‌గా నిర్వహించే వారని ఆయన తెలిపారు. అంబేడ్కర్ బాటలో మనుస్మృతుకి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. సోదరభావంతో, ఐకమత్యం సాధిస్తేనే దేశ పురోగతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంతయ్య, బుద్ధ విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు నర్సింలు, ఆనంద్, పోచయ్య, వెంకటయ్య, మల్లేశం, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులేనా?

- నిలిచిపోయిన గొర్రెల యూనిట్ల పంపిణీ
- 677 యూనిట్లకుగాను 82 యూనిట్లు అందజేత
- త్వరగా ఇవ్వాలని లబ్ధిదారుల వినతి

దౌల్తాబాద్(కొడంగల్):

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మ కులస్తుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం ప్రస్తుతం ఆగిపోయింది. మండలంలోని 20 పంచాయతీల్లో మొదటి విడతగా 677 మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు 82 యూనిట్లు మాత్రమే పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఈ పథకానికి లబ్ధిదారులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు వాటిని పరిశీలించి ఆయా గ్రామాల్లో 1392 మంది లబ్ధిదారులను గుర్తించారు.

కాగా వీరికి రెండు విడతలుగా గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు గతంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. మొదటి దఫా 677 మందికి యూనిట్లు అందజేయాలని నిర్ణయించారు. ఇదిలా



ఉండగా లాటరీ నిర్వహించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం నాలుగు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మాత్రమే 82 యూనిట్లను పంపిణీ చేశారు. వీటిలో గోకఫసల్వాద్‌లోని 26, బాలంపేటలో 19, గుండేపల్లికి 19, బిచ్చాల గ్రామానికి 18 యూనిట్లు అందజేశారు. మిగిలిన వారు గొర్రెల యూనిట్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటి వరకు 450 మంది లబ్ధిదారులు డీడీలు కూడాకట్టారు. తమకు ఎప్పుడు పంపిణీ చేస్తారని లబ్ధిదారులు నిత్యం అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. వీలైనంత త్వరలో పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలి



ప్రభుత్వం సరఫరా చేసే గొర్రెల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్నాం. అధికారులు మొదటి విడత పంపిణీ చేసేందుకు మూడు నెలల కిందట లాటరీ ద్వారా కొంత మందిని ఎంపికచేశారు. డీడీలు కట్టాం. కాని నేటికీ గొర్రెలు పంపిణీ చేయలేదు. వీలైనంత త్వరగా పంపిణీ చేయాలని కోరుతున్నాం.

– రాఘవేందర్, చల్లాపూర్

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు కృషి

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నవాబుపేట(వికారాబాద్): గంగ్యాడ మూసీ నదిపై నిర్మించిన బిడ్జీపై హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు ఇస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగ్యాడ గ్రామాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ మూసీ నది ప్రవాహం, తద్వారా రైతులకు జరిగే లాభనష్టాలను అడిగి తెలుసుకున్నారు. బిడ్జీపై హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆయననుఎ కోరారు. దీనికి స్పందించిన ఆయన ఈ నెలాఖరు వరకు బిడ్జీపై లైట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. కోట్‌పల్లిలో ఉన్నట్లు త్వరలో మూసీలో కూడా బోటింగ్‌ను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఆయన వెంట నాయకులు హరికిషన్‌రెడ్డి, అంజయ్య, ఉపేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రూ.2 కోట్లతో దేవాలయాల అభివృద్ధి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: దేవాలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ రూ.2కోట్ల నిధులు మంజూరు చేసిందని, దీంతో నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడారు. నియోజకవర్గంలోని దోమ, పరిగి, పూడూరు, కుల్కచర్ల మండలాలకు చెందిన 36 దేవాలయాల అభివృద్ధికి ఆ శాఖ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించానన్నారు. గతంలో కూడా ఆరు దేవాలయాలకు నిధులు మంజూరు చేయించానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనూ 16 దేవాలయాలకు నిధులు మంజూరయ్యాయని, దీంతో నియోజకవర్గంలో మొత్తం 58 దేవాలయాలు అభివృద్ధికి నోచుకోనున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు టీ.వెంకటేష్, డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు బావుజి, వెంకట్‌రెడ్డి, సురేందర్, సత్తార్‌మొల్‌సాబ్, అంజిలయ్య, పులిందర్‌రెడ్డి, బాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముదిరాజ్‌లు అభివృద్ధి చెందాలి



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ముదిరాజ్ నాయకులు



నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు

కుల్కచర్ల(పరిగి):

ముదిరాజ్‌లు ఐకమత్యంతో ఉండి విద్యా, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ముదిరాజ్ సంఘ మండల సమావేశాన్ని మండల కేంద్రంలోని పాంబండ దేవాలయం ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు స్వార్థ రాజకీయాలకోసం అనాది నుంచి ముదిరాజ్‌లను ఐకమత్యంగా ఉండకుండా విడగొడుతున్నారని, అలాంటి వారి నుంచి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఐక్యంగా పోరాడితేనే ప్రభుత్వం నుంచి రావాల్సినవి వస్తాయని అన్నారు. దామాషా ప్రకారం మనకు రావాల్సిన ప్రతి ఒక్కదానిపై పోరాటం చేయాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో మదిరాజ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయాలకు అతితంగా ముదిరాజ్‌లు విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం కుల్కచర్ల వివేకానంద చౌరస్తాలో ముదిరాజ్ సంఘం కాల్యండర్‌ను విడుదల చేశారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా చెల్లాపూర్ సర్పంచ్ అంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా జేఏసీ నాయకులు ముంకుందా నాగేశ్వర్, మండల నాయకులు కుల్కచర్ల ఎంపీటీసీ సభ్యుడు అంజిలయ్య, కాటంపల్లి అంజిలయ్య, రవీందర్, మొగులయ్య, వీఆర్ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, రాజు, కర్ణయ్య, రవి, మాసయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


‘సీఎం గారూ వికారాబాద్‌కు రండి’

అనంతగిరి(వికారాబాద్): సీఎం కేసీఆర్ వికారాబాద్‌లో పర్యటించాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుభప్రద్‌పటేల్ ఆయనను సోమవారం కోరారు. ఈమేరకు హైద్రాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను నూతన సంవత్సరం సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శుభప్రద్‌పటేల్





నెక్లెస్‌రోడ్‌లో..



చార్మినార్ దగ్గర..

వెల్‌కమ్ 2018

నయాసాల్ జోష్‌లో సిటీ చిందేసింది.. సంబరం అంబరమంటింది. సిటీజనులు న్యూఇయర్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో కిటకిటలాడాయి. ఎన్టీఆర్ గార్డెన్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, చార్మినార్, శిల్పారామం, గోల్కొండ కోటలో సందర్శకులు సందడి చేశారు.

– సాక్షి, హైదరాబాద్



సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి



లుంబినీ పార్క్‌లో..



ఐమ్యాక్స్ దగ్గర..



గోల్కొండ కోటలో..

క్వాయిష్.. కైట్

సంక్రాంతిని పురస్కరించుకొని తాజ్ కృష్ణా హోటల్‌లో క్వాయిష్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అమీర్‌పేట్‌లోని గ్రీన్ పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో సోమవారం కర్టన్‌రైజర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్స్ సందడి చేశారు. న్యూ కలెక్షన్స్ ప్రదర్శించి హొయలొలికించారు. ఫ్యాషన్ షో ద్వారా సమకూరిన ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువుకు వినియోగిస్తామని నిర్వాహకులు అర్చన, దాల్మియా, సునీతాబన్సాల్, నమితా కనోడియా, వనితా కనోడియా తెలిపారు. – అమీర్‌పేట్



శిల్పారామంలో సందర్శకుల సందడి..



ఎన్టీఆర్ గార్డెన్‌లో..









మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



హలో: ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ : సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00

ఎంసీఏ :శాంత్‌మహల్ (తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



చెత్తా చెదారాన్ని తొలగించాలి

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. పాత బస్టాండ్ ఎదుట పేరుకుపోయిన చెత్తాచెదారంతో పెంటకుప్పలా తలపిస్తోందని వారు తెలిపారు. దీంతో దుర్వాసన వస్తోందని, బస్టాండ్‌లో నిలబడలేకపోతున్నామని, బస్సుల కోసం రోడ్డుపై నిలబడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మోమిన్‌పేట: ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు



అనంతగిరి: శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు



అనంతగిరి: కేక్ కట్ చేస్తున్న ఎస్‌ఐ, తదితరులు

అనంతగిరి: నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకొన్నారు. అర్ధరాత్రి 12 దాటాక అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలు వార్డుల్లో ప్రజలంతా కలిసి ఆడుతూ పాడుతూ గడిపారు. బాణాసాంచా పేల్చి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు రాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. సీఐ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో పెట్రోలింగ్, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు బీజేఆర్ చౌరస్తాలో ఎస్‌ఐ సురేష్ కేక్ కట్ చేసి స్వాగతం పలికారు.

ధారూరులో..

ధారూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల నుంచి వరకు ఆదివారం రాత్రి 12 గంటలకు వరకు వివిధ కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపారు. 2017 వీడ్కోలు పలికి 12.01 గంటలకు కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండల కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహిళలు వాకిళ్లను రంగురంగుల రంగవల్లులతో అందంగా ముస్తాబుచేశారు. ముగ్గులతో 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

మోమిన్‌పేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చిల్లో క్రిస్టియన్లు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రిస్టియన్లు నూతన వస్త్రాలు ధరించి ఉదయం చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుకొన్నారు.

మర్పల్లిలో..

మర్పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంషేట్‌పల్లిలోని హనుమాన్ దేవాలయం వద్ద సత్యనారాయణ వ్రత దీక్షలు చేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ నిర్వాహకులు నాయబ్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ చేశారు.



మర్పల్లి: పూజలో పాల్గొన్న మహిళలు



మర్పల్లి: సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు



ధారూరు: నృత్యాలు చేస్తున్న చిన్నారులు

న్యూస్ బాక్స్

రేపటి నుంచి యోగా ప్రత్యేక శిబిరం

వికారాబాద్ అర్బన్: పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో బుధవారం నుంచి ప్రత్యేక యోగా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు అనంతయ్య, వీరేషం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరం ఉదయం, సాయంత్రం ఉంటుందని పేర్కొన్నారు. ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 9వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడిగా రంగారెడ్డి



నియామక పత్రాన్ని తీసుకుంటున్న దృశ్యం

నవాబుపేట: చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ బీబ్లాక్ అధ్యక్షుడిగా ఎల్.రంగారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకంతో చేవెళ్ల నియోజకవర్గం బీబ్లాక్ అధ్యక్షుడిగా నియమించడానికి కృషి చేసిన మాజీ మంత్రి సబితారెడ్డి, జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రాన్ని మాజీ మంత్రి చేతుల మీదగా ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెపు మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్లు ప్రభాకర్, ఎక్బాల్, నాయకులు బాల్‌రెడ్డి, రఫీ, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



అన్వేష్
పశు వైద్యాధికారి, మోమిన్‌పేట
అంశం: గొర్రెల యూనిట్ల పంపిణీ

ప్రశ్న: మండలంలో ఎన్ని సంఘాలను ఏర్పాటు చేశారు?

జవాబు: మండలంలోని 20 పంచాయతీల్లో 19 గొల్ల, కురుమ సంఘాలను ఏర్పాటుచేశాం. అందులో 1200 మంది లబ్ధిదారులు సభ్యులుగా చేరారు.

ప్రశ్న: మొదటి విడతలో ఎంత మందికి గొర్రెలు ఇప్పించారు?

జవాబు: ఇప్పటి వరకు 90 యూనిట్లకు విడతల వారీగా ఎంపిక చేసి గొర్రెలు ఇప్పించాం.

ప్రశ్న: ఇంకా ఎవరైన లబ్ధిదారులు డీడీలు కట్టి గొర్రెలు తెచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారా?

జవాబు: ప్రస్తుతం 220మంది లబ్ధిదారులు డీడీలు కట్టి గొర్రెలను తెచ్చుకొనేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలో వారికీ ఇప్పిస్తాం.

ప్రశ్న: కర్ణాటక రాష్ట్రం నుంచి తెచ్చిన గొర్రెలు బతకడం లేదంటున్నారు. నిజమేనా?

జవాబు: అలాంటిది ఏమీలేదు. రవాణా చేయడం వల్ల అలసిపోయి ఆహారం సరిగా అందక నిరసించి పోతున్నాయి. వారం రోజులు గడిస్తే ఆరోగ్యంగా తయారవుతున్నాయి.

ప్రశ్న: కొంతమంది లబ్ధిదారులు చనిపోతున్నాయన్న నెపంతో అమ్ముకొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమేనా?

జవాబు: అమ్ముకుంటున్నారా సంగతి నా దృష్టికి రాలేదు. త్వరలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి విచారణ చేస్తాం. అమ్ముకున్నట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తాం.

ప్రశ్న: సరైన వైద్యం అందడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏమంటారు?

జవాబు: ప్రభుత్వం సంచార వైద్యాన్ని ఏర్పాటుచేసింది. మేము అందుబాటులో లేకుంటే 106 సమాచారం అందిస్తే చాలు వెంటనే వైద్యం అందుతుంది.

– మోమిన్‌పేట:

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*
A. Nicotine and Pyrethroids.
iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*
A. Fruits and flowers
iv) *Name the alkaloid which is used to prevent malaria.*
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

- » Father's or mother's son: Brother
- » Father's or mother's daughter: Sister
- » Father's or mother's father: Grandfather
- » Father's or mother's mother: Grandmother
- » Father's or mother's brother: Uncle
- » Father's or mother's sister: Aunt
- » Uncle's or aunt's son or daughter: Cousin
- » Brother's or sister's son: Nephew
- » Brother's or sister's daughter: Niece
- » Brother's wife: Sister-in-law
- » Sister's husband: Brother-in-law
- » Son's or daughter's son: Grandson
- » Son's or daughter's daughter: Granddaughter
- » Son's wife: Daughter-in-law
- » Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child   Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4

3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4

(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S+
∴ U is the daughter of Y ⇒ Y; S —— U (+, –)
Y is the only child of D and D is married to X ⇒ D ⇔ X / Y
D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations

X ⇔ D —— P
(+) | (–) (?)
Y (?)
S —— U
(+) (–)

5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.
P ⇔ —— R
– + –
Q
⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.
S
/ ⇔ T
+ –

U is the father of only R and V. Therefore V got married to P.
U+
P ⇔ V R
+ –
Q
U doesn't have any sibling means U should get married to T.
S
U ⇔ T
–
P ⇔ V R
– + –
Q
–
R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2


9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers





నేటినుంచి జిల్లాస్థాయి టోర్నీ

కుల్కచర్ల(పరిగి): మండల పరిధిలోని పుట్టపహడ్ అనుబంధ చీకర్లబండ తండాలో మంగళవారం నుంచి జై సేవాలాల్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించన్నుట్లు సంఘం సభ్యులు తెలిపారు. టోర్నీలో పాల్గొనే జట్లు రూ. 800 ప్రవేశ రుసుముగా చెల్లించాలని చెప్పారు. టోర్నీలో ప్రథమ బహుమతి రూ. 12 వేలు, రెండో బహూమతి రూ. 6 వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దీంతోపాటు ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ హాజరవనున్నట్లు తెలిపారు. వివరాలకు 9959958530, 8466927892 9963509845 నంబర్లలో సంప్రదించవచ్చు.

కాగ్నాకు హారతి



హారతి ఇస్తున్న సభ్యులు

తాండూరు: తాండూరు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం కాగ్నా నదికి హారతి ఇచ్చారు. పౌర్ణమి సందర్భంగా శివపారాయణ సమితి సభ్యులతో కలిసి పట్టణ శివారులో ఉన్న కాగ్నానదికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూరు హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ లింగదల్లి రవి, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధి బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రేపు జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతగిరి(వికారాబాద్): రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌ఓ హన్మంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ పోటీలకు 15–29 సంవత్సరాల లోపు యువతీయువకులు 2 ఫోటోలు, పుట్టిన తేదికి సంబంధించిన పత్రాల తో హాజరు కావాలని సూచించారు. ముఖ్యంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, వన్‌యాక్టుప్లే(నాటిక), ఇంగ్లీష్ లేదా హిందీలో వకృత్వం పోటీలు, సాంప్రదాయ గాత్రము (హిందుస్థానీ, కర్ణాటక), సాంప్రదాయ నృత్యం(భరతనాట్యం, కూచీపూడి, మణిపురి, ఓడిస్సీ, కథక్), క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్ (పిల్లనగ్రోవి, వీణ, సితార), మృదంగం, తబలా, హార్మోనియం(లైట్), గిటార్‌లో ప్రతిభ చూపించొచ్చని చెప్పారు. అర్హత కలిగిన యువతీయువకులు వివరాలను, పాల్గొను అంశాలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని తమ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 9849909071లో సంప్రదించవచ్చు.



• నయనానందకరం

శిల్పారామంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. శ్రీహరి మంగళంపల్లి, నేహాసింగ్ బృందం భరతనాట్య ప్రదర్శన, రిచాగుప్తా న్యూఢిల్లీ కథక్ డాన్స్ గ్రూప్ , వాణి రమణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించాయి. – మాదాపూర్



ప్రాజెక్టులో పర్యాటకుల సందడి



యువజంట బోటింగ్

కోట్‌పల్లిలో నయాజోష్

ధారూరు(వికారాబాద్): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పర్యాటకులు సోమవారం కోట్‌పల్లి ప్రాజెక్టుకు పోటెత్తారు. జనవరి మొదటిరోజు కావడంతో జిల్లాతో పాటు నగరం నుంచి వేలాదిగా తరలివచ్చారు. యువతీ, యువకులతోపాటు పలు కుటుంబాలు తమ బంధువులతో కలిసి ప్రాజెక్టుకు చేరుకున్నాయి. మధ్యాహ్నం ఇక్కడే వంటలు చేసుకుని భోజనాలు చేశారు. ప్రాజెక్టు సమీపంలోని అడవిలో, ప్రాజెక్టు నీటి ఒడ్డున కాలక్షేపం చేస్తూ సేదతీరారు. ప్రాజెక్టులో యువతీయువకులు కేరింతలు కొడుతూ గంటల తరబడి గడిపుతూ సెల్ఫీలు తీసుకున్నారు. పర్యాటకులు భారీగా రావడంతో ప్రాజెక్టు ఒడ్డున వివిధ రకాల తినుమండారాలు దుకాణాలు వెలిశాయి.

ప్రాజెక్టుకు పోటెత్తిన పర్యాటకులు

- సామూహిక వన భోజనాలు
- బోటింగ్‌తో యువత సందడి
- సెల్ఫీలతో హంగామా





చిలక జ్యోస్యం చెప్పించుకుంటున్న పర్యాటకులు



ప్రాజెక్టు సమీపంలో వనభోజనాలు

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

బొంరాస్‌పేట(కొడంగల్): మండల పరిధిలో ని తుంకిమెట్ల అనుబంధ దేవులానాయక్ తండాలో సంత్‌సేవాలాల్ మహరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. కొడంగల్ సీఐ శంకర్, టీఆర్ఎస్ నాయకులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రికెట్ యువకుల్లో ఐకమత్యాన్ని, క్రీడా స్ఫూర్తిని నింపుతుందని చెప్పారు. సోదరభావంతో యువకులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాల ని సూచించారు. టోర్నీ లో విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ. రూ.12,222, ద్వితీయ బహుమతిగా రూ.6, 666లను ఇవ్వనున్నట్లు టోర్నీ నిర్వాహకులు అర్జున్, రాజు, నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు శేరి నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, రామకృష్ణయాదవ్ ఉన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న సీఐ శంకర్

‘సాఫ్ట్‌లైన్’ విజేతలు మమత, శిరీష, మహేష్

విజేతలకు కంప్యూటర్లు అందజేత



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆంజనేయులు



మొదటి విజేత మమత



రెండో విజేత శిరీష



మూడో విజేత మహేష్

పరిగి: గత నెలలో పరిగిలో నిర్వహించిన సాఫ్ట్‌లైన్ కంప్యూటర్స్ టెస్టు ఫలాతాలను సంస్థ ప్రతినిధులు సోమవారం విడుదల చేసింది. ఈ టెస్టుకు మొత్తం 34 పాఠశాలల నుంచి 2063 మంది విద్యార్థులు హాజరవగా ముగ్గురిని విజేతలుగా ప్రకటించింది. వీరికి సంస్థ సర్టిఫికెట్లతో పాటు కంప్యూటర్లను బహుమతిగా అందజేశారు. విద్యార్థులు హాజరైన ప్రతి పాఠశాలకు మరో ఐదు ఇతర బహుతులు అదనంగా అందజేశారు. వందకు 81 మార్కులతో జాఫర్‌పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని మమత మొదటి స్థానంలో, ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని శిరీష 79 మార్కులతో రెండవ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమకు చెందిన మహేష్ 75 మార్కులతో మూడో స్థానంలో నిలిచాడు. వీరికి సంస్థ డైరక్టర్ ఆంజనేయులు ఒక్కో కంప్యూటర్ చొప్పున అందజేసి అభినందించారు.



దౌల్తాబాద్: మండల పరిధిలోని కౌడీడ్‌లో తాగునీటి సౌకర్యం సరిగా లేక అంగన్‌వాడీ చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రానికి సమీపంలో ఉన్న బోరు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 94940 18280

నూతన వేడుకలు అదుర్స్







బాలాజీనగర్‌లో ముగ్గుల్లో రంగులను నింపుతున్న చిన్నారులు, నవీన ఆదర్శ కాన్వెంట్ ప్లే స్కూల్‌లో వేడుకలు, బొంరాస్‌పేట: కేరింతలతో కొత్త ఏడాదికి స్వాగతం

కొడంగల్ రూరల్: నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం రాత్రి నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లో యువత కేకులు కట్ చేసి నృత్యాలు చేశారు. సోమవారం కొడంగల్ మండల కేంద్రంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ ప్లే స్కూల్, లాహోటి కాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల నిర్వాహకులు విద్యార్థులతో కేక్ కట్ చేయించి పంచుకున్నారు. దీంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సోమవారం ఉదయం తమ ఇళ్ల వాకిళ్లలో కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. నవీన ఆదర్శ కాన్వెంట్ ప్లే స్కూల్ ప్రిన్స్‌పాల్ నరేష్‌రాజ్, కరస్పాండెంట్ లక్ష్మీవెంకట్ ముదిరాజ్, లాహోటీ కళాశాలల చైర్మన్ పున్నం చంద్ లాహోటీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: కొత్త సంవత్సర వేడుకలు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే ఆలయాలు కిటకిటలాడాయి. చర్చిల్లో ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి యువకులు ఆటపాటలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



ముగ్గు వేస్తున్న చిన్నారి

ఆలయాల్లో జనం కిటకిట



తిరుప్పావై వినిపిస్తున్న శ్రీనివాసాచార్యులు



ప్రసాదం కోసం క్యూలో మహిళలు

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన పట్టణంలోని బాలాజీ ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. 128 మంది భక్తులు స్వామివారికి ప్రసాదం చేయించారు. ఒక్కో భక్తుడు రూ.300 చెల్లించి ప్రసాద సేవలో పాల్గొన్నారు. ధనుర్మాసం ప్రత్యేక పూజలను పురస్కరించుకొని ధరూర్ శ్రీనివాసాచార్యులు తిరుప్పావై పారాయణం చేశారు. దైవ ధ్యానంతోనే సన్మార్గం ప్రాప్తిస్తుందని చెప్పారు. శ్రీవారి ఆలయంలో నిత్యం కొనసాగుతున్న కైంకర్యాల్లో భాగంగా భగవద్గీత పారాయణం చేశారు. ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Zone Guide

రేపు బీజేపీ కార్యవర్గ సమావేశం

బొంరాస్‌పేట: బీజేపీ మండల కార్యవర్గ సమావేశం బుధవారం మండల పరిధిలోని మదన్‌పల్లిలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బాబయ్యనాయుడు తెలిపారు. ఉదయం 10గంటలకు మండల కార్యవర్గ సభ్యులు, పోలింగ్‌బూత్ సభ్యులు, బీజేపీ వివిధ విభాగాల గ్రామ, మండల స్థాయి కమిటీల కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని సూచించారు. పార్టీ జిల్లా నాయకులు హాజరు కానున్నట్లు చెప్పారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని లక్ష్మీపల్లిలో ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువు ప్రాముఖ్యత, తెలంగాణ అంశంపై పాటలు పాడి నృత్యాలు చేశారు. ఉప సర్పంచు హన్మంతు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కిష్టప్ప ప్రారంభించారు. గ్రామానికి చెందిన యువకులు ప్రకాష్, నరేష్ మాస్టర్ రాజు రెండు నెలలుగా విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించారు. గ్రామ చౌరస్తాలో ఆదివారం రాత్రి నిర్వహించిన నృత్యాలు అలరించాయి. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోవిందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు



ఇరుముడితో స్వాములు

దౌల్తాబాద్: పలువురు అయ్యప్పస్వాములు సోమవారం కేరళలోని శబరికి బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రంలోని బలభీమసేన దేవాలయంలో ఏర్పాటు చేసిన సన్నిధానంలో మహబూబ్‌నగర్‌కు చెందిన కాళ్ల రాంచంద్రయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్న అయ్యప్పస్వాములు అయ్యప్ప సన్నిధికి బయలుదేరారు. అయ్యప్పస్వాముల భభక్తిగీతాలాపన, శరణుఘోషతో ఆలయం మారుమోగింది. 41రోజుల పాటు కఠోర దీక్షలో ఉన్న స్వాములు శబరిలోని అయ్యప్పస్వామి దర్శనానికి పయనమయ్యారు. గురుస్వాములు ప్రవీణ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, స్వాములు నరేందర్, నారాయణరెడ్డి, హన్మంతు, కృష్ణ, గోపాల్ ఉన్నారు.

12
మన కొడంగల్
సాక్షి వికారాబాద్
మంగళవారం | జనవరి | 2 | 2018

న్యూస్ బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గీత కార్మికులు

కొడంగల్: మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పట్టణంలోని గీత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు బాబుగౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్‌లో కల్లు వ్యాపారం తగ్గిపోయిందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, సాయిలు గౌడ్, దత్తు గౌడ్, శేఖర్‌గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సహకరించాలి

బొంరాస్‌పేట: శాంతి భద్రతల పరిరక్షణ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజలు సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పోలీసు శాఖ అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ఈఏడాదిలో మండలంలో నేరాలను అరికట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది మేఘన తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్


సమస్యలు పరిష్కరించండి



దౌల్తాబాద్: మాది గోకఫసల్‌వాద్ పంచాయతీ బోడ మర్రి తండా. తండాలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు సరిగా లేదు. పాఠశాల భవనానికి మరమ్మతులు అవసరం. సీసీ రోడ్డు లేదు. తండాకు వెళ్లే రోడ్డు సరిగా లేదు. నాయకులు ఎన్నికలప్పుడు వస్తారు..

-సీతారాంనాయక్, బోడమర్రి తండా

రోడ్డు వేయాలి



మాది మామిడి కుంట గ్రామం. మా ఊరికి ఇప్పటి వరకు రోడ్డు లేదు. ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ఎద్దుల బండే దిక్కు. ఏదైనా అత్యవసర సమయాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే, అధికారులను చాలా సార్లు చెప్పినా ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-మొగులప్ప, మామిడికుంట

మద్దతు అంతంతేనా?

'కంది'పోతున్న రైతులు

ప్రభుత్వ మద్దతు ధర రూ.5450

రూ.8వేలు ఇవ్వాలని విజ్ఞప్తి





కందులను నూర్పిడి చేస్తున్న రైతులు, దౌల్తాబాద్‌లోని కందిపంట

దౌల్తాబాద్: ప్రభుత్వం ప్రకటించిన అరకొర మద్దతు ధర ఏమాత్రం సరిపోవడంలేదని కంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రూ.8వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. రూ.5450 ధర ప్రకటించడంతో నష్టాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 20వేల ఎకరాల్లో కంది సాగు చేశారు. అయితే, గడిచిన మూడేళ్లలో కంది ధర దిగుతూ రావడంతో రైతులు ఆశలు వదులుకున్నారు. 2015లో తాండూరు మార్కెట్ యార్డులో క్వింటాల్ కందులు రూ.9వేల నుంచి రూ.12వేల వరకు రికార్డు స్థాయిలో ధర పలికింది. 2016లోనూ ధరలు ఉంటాయనే నమ్మకంతో రైతులు మండలంలో 25వేల ఎకరాలకు పైగా సాగు చేశారు. ప్రభుత్వం రైతుల ఆశలకు గండికొడుతూ క్వింటాలు ధర రూ. 5వేలకు తగ్గించడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

కష్టాల సాగు..

మండలంలో అధికశాతం రైతులు కందిపంట సాగుచేస్తుంటారు. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు పంట ఏపుగా పెరగడంతో ఎంతో సంతోషపడ్డారు. మంచి దిగుబడి వస్తుందని భావించారు. కాని, కాపు దశకు రాగానే వర్షాలు జాడలేకుండా పోయాయి. దీంతో ఆశించిన దిగుబడి రాలేదు. తెగుళ్ల బెడద రైతును కుంగదీసింది. ఎకరాకు రూ.20వేల చొప్పున పెట్టుబడులు పెట్టారు.

అరకొరగా మద్దతు...

ప్రభుత్వం గతేడాది క్వింటాలు కందులకు రూ.5050 ధరను నిర్ణయించింది. ఈ ఏడాది రూ.5450 ధరను నిర్ణయించింది. కొంతమంది రైతులు స్థానికంగా దళారులకు రూ.4200 విక్రయిస్తూ నష్టాల పాలవుతున్నారు. ఇప్పటికే రైతుల పొలాల్లో దళారులు కందులను కొనుగోళ్లు ప్రారంభించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంది మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.10వేలు ప్రకటించాలి



ప్రస్తుతం పండించిన కందికి మద్దతు ధర క్వింటాలుకు రూ.10వేలు ప్రకటించాలి. ఎకరాకు రూ.20వేలు పెట్టుబడి పెట్టాం. పంట కాపు దశలో వర్షాలు లేకపోవడంతో దిగుబడి తగ్గిపోయింది. చివరకు అప్పులే మిగులుతున్నాయి. మద్దతు ధర పెంచితేనే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

వినోద్, రైతు, చంద్రకల్

ముగిసిన కృష్ణగిరి జాతర



కృష్ణగిరిలో భక్తుల మొక్కులు

బొంరాస్‌పేట: మండల పరిధి దుద్యాల శివారులోని కృష్ణగిరిలో వెలిసిన శ్రీకృష్ణస్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

'నూతన' పూజలు

ఉత్సవాల ముగింపురోజు సోమవారం నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో భక్తులు కృష్ణగిరిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆలయ పరిసరాల్లో ఆనందంగా గడిపారు. దేవాలయ కమిటీ సభ్యులు రాంసింగ్, కృష్ణ, హన్మంతు, ప్రతాప్‌సింగ్, కేశవులు, వెంకటయ్య, నాయకులు దుద్యాల ఎల్లప్ప, చిన్నసాయన్న, సాయిలు, ఆలయ పూజారులు విశ్వనాథం, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

షఫీ
ఈఓపీఆర్‌డీ, దౌల్తాబాద్

పంచాయతీ పాలనపై దృష్టి



దౌల్తాబాద్: మండల పరిధిలోని ఆయా పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తూ కార్యదర్శుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తున్నామని ఈఓపీఆర్‌డీ షఫీ తెలిపారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని పంచాయతీలు? ఎంత మంది కార్యదర్శులు ఉన్నారు?

జవాబు:మొత్తం 20 పంచాయతీలు ఉన్నాయి. అయితే, ఐదుగురు కార్యదర్శులు మాత్రమే ఉన్నారు.

ప్రశ్న: కార్యదర్శుల కొరతతో అభివృద్ధి ఎలా సాధ్యం?

జవాబు: కార్యదర్శుల కొరత విషయం ఉన్నతాధికారులకు వివరించాము. ఒక్కో కార్యదర్శికి నాలుగు పంచాయతీలు అప్పగించి సర్పంచుల సహకారంతో ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న: ఎస్సీ, ఎస్టీలకు బ్యాంకు రుణాలు మంజూరయ్యాయా?

జవాబు: ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు రుణాలు సబ్సీడీపై మంజూరయ్యాయి. అయితే ఆయా బ్యాంకుల పరిధిలో గ్రౌండింగ్ కాలేదు. త్వరలో అయ్యేలా చూస్తాం.

ప్రశ్న: 500కు పైగా జనాభా ఉన్న తండాలు పంచాయతీలుగా ఎన్ని మారనున్నాయి?

జవాబు:ఆయా తండాలు, అనుబంధ గ్రామాల జనాభాను ఉన్నతాధికారులకు పంపించాం. 13 గ్రామాలు, తండాలు పంచాయతీలుగా మారడానికి అవకాశం ఉంది.

ప్రశ్న: గ్రామాల్లో నిధుల సమస్యతో తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్య సమస్య ఉందా?

జవాబు: ఇటీవల పంచాయతీలకు వచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులతో సమస్యలను పరిష్కరిస్తాం.

ప్రశ్న: పంచాయతీల నిధులతో కరెంటు బిల్లులు చెల్లిస్తే పనులు చేయడం ఎలా?

జవాబు: ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీకి వచ్చిన 30శాతం నిధులు కరెంటు బిల్లులు కట్టాలని ఆదేశాలు ఉన్నాయి. ఈ విషయం సర్పంచులకు చెప్పి బిల్లులు కట్టిస్తున్నాం.

లారీలకు పెనాల్టీలు విధించడం నిలపాలి

తాండూరు: నిత్యావసర సరుకులతో పాటు ప్రజావసరాలను తీర్చే బరువు మోస్తున్న లారీలపై అక్రమ కేసులు, పెనాల్టీలతో అధికారులు వేధించరాదంటూ తాండూరు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భగవాన్ కరీమ్ డిమాండ్ చేశారు. తాండూరులోని తమ కార్యాలయంలో సోమ వారం లారీ ఓనర్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరులో వందల సంఖ్యలో లారీలను ఫైనాన్స్ పద్ధతిలో తీసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అలాంటి వారిపై అధికారులు జారిమానాల పేరుతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటీవల డ్రైవర్‌లు దొరకడమే కష్టంగా ఉందని, అయితే ప్రభుత్వం అధికారులు మాత్రం పదో తరగతి పాసైన వారికే లారీ నడిపించేందుకు లైసెన్స్‌లను జారీ చేస్తామనడం సమంజసం కాదన్నారు. రోడ్డుపైనే లారీలను నిలిపితే పోలీసులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి దగ్ధం



కాలిపోతున్న గడ్డి

కొడంగల్ రూరల్: షార్ట్‌సర్క్యూట్‌తో పశుగ్రాసం కాలిపోయింది. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం మండల పరిధిలోని లక్ష్మీపల్లి శివారులో చోటుచేసుకొంది. వివరాలు.. గ్రామానికి చెందిన రైతు కొత్తింటి హన్మప్ప పొలం దగ్గర పశుగ్రాసాన్ని నిల్వ ఉంచుకున్నాడు. సోమవారం గడ్డి కుప్ప సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు గాలికి ఒకదానికి ఒకటి తగిలి షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు వచ్చాయి. గడ్డికుప్ప మీదపడడంతో మంటలు చెలరేగాయి. కొద్దిసేపట్లోనే గడ్డి పూర్తిగా కాలిపోయింది. రూ. 10 వేల నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు.

న్యూస్ బాక్స్

విద్యార్థుల సేవా నిరతి



ఆరాధన ఫౌండేషన్‌కు సామగ్రి అందజేస్తున్న స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్

పరిగి: విద్యార్థి దశనుంచే సామాజిక సేవా నిరతిని పెంపొందించుకోవాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాములు, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు సమకూర్చిన ఉప్పు, చింతపండు, బియ్యం నూనె, పేస్టులు తదితర వస్తువులను సోమవారం ఆరాధన ఫౌండేషన్ వారికి అందజేశారు. వీటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు ఇలా నూతన సంవత్సరం రోజున డబ్బులు వృథా చేయకుండా తమకు తోచిన సేవా కార్యక్రమాలకు వినియోగించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ ఇలా సమాజ సేవకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరాధన ఫౌండేషన్ డైరెక్టర్ మాధవరావ్, వైస్ ప్రిన్సిపల్ వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు చెబుతున్న రవీందర్‌నాయక్

కుల్కచర్ల: అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్.. సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేడు ఐనాపూర్‌లో ముగ్గుల పోటీ

దోమ: మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో మంగళవారం విప్రో, సంతూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయా సంస్థల సేల్స్ మేనేజర్ నర్సింహులు తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరికొన్ని పాల్గొన్న వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్‌ల శిబిరం

పరిగి: దివ్యాంగుల కోసం బస్‌పాస్ శిబికం ఈ నెల 3వ తేదీన బుధవారం పరిగి బస్టాండ్‌లో ఏర్పాటుచేస్తున్నట్లు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి నర్సింహులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు 50 శాతం రాయితీపై ఆర్టీసీ ఈ పాస్‌లను అందజేస్తుందని వివరించారు.

మృత్యు కుహరాలు

- ప్రమాదకరంగా పాడుబడ్డ బావులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆందోళనలో కుల్కచర్ల మండల ప్రజలు

కుల్కచర్ల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాడుబడ్డ బావులు మృత్యు కుహరాలుగా మారాయి. వీటితో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా వీటిని పూడ్చివేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరుతున్నారు. చాలా ఏళ్ల క్రితం నాటి వ్యవసాయ బావులు, తాగునీటి బావులు ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయి. ప్రసుత్తం బోర్లు అందుబాటులోకి రావడంతో వీటి వినియోగం లేకుండాపోయింది. దీంతో సమీప ప్రాంతాల ప్రజలు వీటిలో చెత్తాచెదారం వేస్తున్నారు. వర్షాకాలంలో నీరు వస్తే చెత్త కుళ్లిపోయి మురుగు వాసన వస్తోంది. ఈ బాడుపడ్డ బావుల చుట్టూ చిన్నారులు, విద్యార్థులు నిత్యం ఆడుకుంటున్నారు. దీంతో ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే బండవెల్కిచర్ల, వీరాపూర్, చాకల్‌పల్లి గ్రామాల్లో జరిగిన దుర్ఘటనల్లో పలువురు చిన్నారులు పాడుబడ్డ బావుల్లో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. మండల పరిధిలోని పుట్టపహడ్, అంతారం, ఇప్పాయిపల్లి, కుస్మసముద్రం, అనంతసాగర్, ముజాహిద్‌పూర్, రాంరెడ్డిపల్లి, బండవెల్కిచర్ల, తిర్మాలాపూర్, కామునిపల్లి, చౌడపూర్, మందిపల్ గ్రామాల్లో పాడుబడ్డ బావులో చాలా ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం కింద వీటిని పూడ్చేందుకు చేపట్టిన పనులు నిధుల లేమితో మధ్యలోనే ఆగిపోయాయి. ఈ సారి వర్షాలు బాగా పడటంతో పాతబావులన్నీ నిండుకుండల్లా మారాయి. గతంలో మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లో 44 పాడుబడ్డ బావులను గుర్తించారు. వీటిని పూడ్చాలని ప్రతిపాదనలు కూడా పంపారు. కానీ ఇప్పటి వరకు ఈ ఊసే లేదు. ఉపాధిహామీ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న బావులను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.



గోరిగడ్డ తండాలో పాడుబడిన గుంత

అధికారులను కోరాం



గ్రామంలో పాడుబడ్డ బావులతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో వీటిని పూడ్చేయాలని అనేక సార్లు అధికారులను కోరాం. ప్రతిపాదనలు కూడా పంపించాం. కానీ ఇప్పటి వరకు పూడ్చలేదు. అధికారులు ఇప్పటికైనా వీటిపై దృష్టి సారించాలి.

– ఆనంద్ ఇప్పాయిపల్లి

సగం పూడ్చారు



పాడుబడ్డ బావులపై అధికారులకు ఫిర్యాదు చేయగా గ్రామంలోని ఎస్సీ కాలనీలోని బావిని సగం వరకు పూడ్చి ఆపేశారు. దీంతో గ్రామస్తులు చెత్తాచెదారాన్ని ఇందులోనే వేస్తున్నారు. దీనివల్ల భరించలేని వాసన వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలి.

– హరినాథ్‌రెడ్డి, పుట్టపహడ్

ప్రతిపాదనలు పంపాం



గ్రామాల్లోని పాడుబడ్డ బావులను పూడ్చాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరడంతో గతంలోనే దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాం. కానీ ప్రస్తుతం వీటిని పూడ్చేందుకు ఉపాధి హామీ కింద అవకాశం లేదు. చాల గ్రామాల్లో ఈ డిమాండ్ ఉంది. మంజూరు వస్తే తప్పకుండా పూడ్చివేయిస్తాం.

– మల్లికార్జున్, ఉపాధి హామీ ఏపీఓ కుల్కచర్ల

స్వయం ఉపాధితో ఎదగాలి

పూడూరు:

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పూడూరు ఎస్‌బీఐ మేనేజర్ శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని మన్నెగుడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజు హోటల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత నిరాశ చెందకుండా స్వయం ఉపాధిబాట పట్టాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రాయితీపై రుణాలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన వారు కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు జాహెద్, తిర్మలయ్యగౌడ్, శ్రీనివాస్, అంజయ్య, గౌస్‌పటేల్, రాములు, రాజు, లక్ష్మణ్, రాజేష్, అనిల్, అన్వర్ ఉన్నారు.



మన్నెగుడలో హోటల్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

అలరించిన నృత్యాలు

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని లక్ష్మీపల్లిలో ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువు ప్రాముఖ్యత, తెలంగాణ అంశంపై పాటలు పాడి నృత్యాలు చేశారు. ఉప సర్పంచు హన్మంతు అధ్యక్ష్యతన నిర్వహించిన కార్యక్రమానికి జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కిష్టప్ప ప్రారంభించారు. గ్రామానికి చెందిన యువకులు ప్రకాష్, నరేష్ మాస్టర్ రాజు రెండు నెలలుగా విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించారు. గ్రామ చౌరస్తాలో ఆదివారం రాత్రి నిర్వహించిన నృత్యాలు అలరించాయి. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



మన పరిగి

సాక్షి
వికారాబాద్

మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



హలో: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఇ..ఈ: భవానీ 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఎంసీఏ:
శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

ఉల్లాసంగా నూతన వేడుకలు



బాహార్‌పేట్‌లో నూతన సంవత్సర వేడుకలు



పరిగిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సంబరాలు



నూతన సంవత్సరం సందర్భంగా ముగ్గులతో నిండిన వాకిళ్లు



పరిగి కృష్ణవేణి స్కూల్‌లో విద్యార్థుల నృత్యాలు



పాంబండపైన భక్తుల సందడి



పూడూరు: సేదతీరుతున్న భక్తులు

- కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగితేలిన యువత
- కేక్‌లు కట్ చేసి బ్యాండు మేళాల మధ్య నృత్యాలు
- కిటకిటలాడిన ఆలయాలు

పరిగి: పట్టణంతో పాటు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూనే 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని గ్రామాలు, మండల కేంద్రాల్లో హడావుడి నెలకొంది. ఇప్పటి వరకు పట్టణాలకే పరిమితమైన నూతన సంవత్సర వేడుకలు ఈ సారి గ్రామాల్లోనూ కనిపించాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు డ్యాన్సులతో ఎంజాయ్ చేస్తూ గడిపిన యువత అర్ధరాత్రి 12 కాగానే కేకులు కట్‌చేసి హంగామా చేశారు. మహిళలు, పిల్లలు సైతం నూతన సంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. పట్టణంలోని చర్చీలన్నింటిలో ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని దేవాలయాలు కిటకిటలాడాయి. షిరిడీసాయి మందిరం, లొంకహనుమాన్ దేవాలయం, శివాలయం, వేంకటేశ్వరాలయం తదితర దేవాలయాల్లో భక్తులు సందడి చేశారు. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. పరిగిలో నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, పరిగి మండల అధ్యక్షుడు నగేష్ తదితరులు పరిగి బాహర్‌పేట్ అంగన్‌వాడి కేంద్రంలో కార్యకర్త వెంకటమ్మ, నాయకులు ముకుంద్ అశోక్, తదితరులు పిల్లల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.



పూడూరు: ఆలయ ప్రాంగణంలో భక్తులు



కొలువుదీరిన రామలింగేశ్వరుడు

కృష్ణవేణి పాఠశాలలో..

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పరిగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

దామగుండంలో ప్రత్యేక పూజలు..

పూడూరు: నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని దామగుండ రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయ ప్రాంగాణంలో ఉన్న పుష్కరిణిలో స్నానాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి నర్సింహాచారి సంబరాలు నిర్వహించారు.

ఆలయాలకు భక్తుల తాకిడి..

కుల్కచర్ల: మండలంలో నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. 2017కి వీడ్కోలు పలికి , 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వేడుకల్లో మునిగితేలారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని పాంబండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలో మైలమ్మ చెరువు దగ్గర ఉన్న అంజనేయ స్వామిని, అయ్యప్ప కొండ పైన శివాలయంలో లింగమూర్తిని, లక్ష్మిదేవిని దర్శించుకున్నారు.

న్యూస్ బాక్స్

చన్గోముల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



బ్రిడ్జి పనులు చేస్తున్న సిబ్బంది

పూడూరు: మండల పరిధిలోని చన్గోముల్ గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కంకల్ బ్రిడ్జి నిర్మాణ పనులు 70శాతం పూర్తయ్యాయి. చన్గోముల్ వంతెన పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం



దోమ: ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెంగాణ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని తెలంగాణ ఇంటిపార్టీ జిల్లా అధ్యక్షుడు రామన్న ఆరోపించారు. మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. దీన్ని నిరసిస్తూ ఈ నెల 27న దళిత మేధావులతో వికారాబాద్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తప్ప, శ్రీను, కాశప్ప, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీలకు పెనాల్టీలు విధించడం నిలపాలి

తాండూరు: నిత్యావసర సరుకులతో పాటు ప్రజావసరాలను తీర్చే బరువు మోస్తున్న లారీలపై అక్రమ కేసులు, పెనాల్టీలతో అధికారులు వేధించరాదంటూ తాండూరు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భగవాన్ కరీమ్ డిమాండ్ చేశారు. తాండూరులోని తమ కార్యాలయంలో సోమ వారం లారీ ఓనర్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో వందల సంఖ్యలో లారీలను ఫైనాన్స్ పద్ధతిలో తీసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అలాంటి వారిపై అధికారులు జారిమానాల పేరుతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటీవల డ్రైవర్‌లు దొరకడమే కష్టంగా ఉందని, అయితే ప్రభుత్వం అధికారులు మాత్రం పదో తరగతి పాసైన వారికే లారీ నడిపించేందుకు లైసెన్స్‌లను జారీ చేస్తామనడం సమంజసం కాదన్నారు. తాండూరులో ఉన్న లారీ పార్కింగ్‌లో మున్సిపల్ భవనం నిర్మిస్తున్నారని, అయితే తమ లారీలకు మాత్రం ఇంకా పార్కింగ్ స్థలం కేటాయించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రోడ్డుపైనే లారీలను నిలిపితే పోలీసులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

తాండూరు రూరల్: జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి పీఆర్టీయూ నాయకులు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోమవారం ఆమెను నాయకులు జైపాల్‌రెడ్డి, మొగులయ్య, నాగప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, శశిధర్ ఉన్నారు.

జోష్‌ఫుల్ ఆరంభం..


పెద్దేముల్: భూ కైలాస్ ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి

తాండూరు రూరల్: నూతన సంవత్సర వేడుకలు ఆది, సోమవారాల్లో అట్టహాసంగా జరిగాయి. డప్పు వాయిద్యాల మధ్య యువకులు కేరింతలు కొడుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం మహిళలు ఇళ్ల వద్ద రంగురంగుల ముగ్గులు వేశారు. మండల పరిధిలోని అంతారంతండా భూకైలాస్ జ్యోతిర్లింగ ఆలయానికి భక్తులు తరలివచ్చారు.

అమ్మ అనాథాశ్రమంలో వేడుకలు

పట్టణంలోని అమ్మ అనాథాశ్రమంలో సీఐటీయూ నాయకులు సోమవారం కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆశ్రమంలో అనాథ పిల్లలతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం వారికి పండ్లు, చాకెట్లు, మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనాథలని అధైర్యపడొద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్ర య్య, టీమాస్ మండల కన్వీనర్ జైపాల్ తదితరులు ఉన్నారు.

అడికిచెర్లలో వైఎస్సార్‌సీపీ నాయకుల వేడుకలు

పెద్దేముల్: మండల పరిధిలోని అడికిచెర్ల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు కేక్ కట్ చేసి నలుగురికి పంచుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్, యూత్ ప్రెసిడెంట్ సురేష్ రాథోడ్, వార్డు సభ్యులు చంద్రారెడ్డి, 'సురేశ్, భీంసింగ్, సద్దామ్ తదితరులు ఉన్నారు.

కరన్‌కోట్: కొత్త సంవత్సరానికి ప్రజలు సాదర స్వాగతం పలికారు. 2017కు వీడ్కోలు పలికి 2018 సంవత్సరానికి సంబరాల మధ్య ఆహ్వానం పలికారు. నూతన సంవత్సర వేడుకలతో తాండూరు మండలం మునిగిపోయింది. తాండూరు మండల పరిధిలోని కరన్‌కోట్, చంద్రవంచ, బెల్కటూర్ తదితర గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకు ఆడిపాడుతూ ఆనందంలో మునిగిన యువత కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇక తెల్లారి సోమవారం రంగు రంగుల ముగ్గులతో ఇంటిని ముస్తాబు చేసి పిండి వంటలు వండుకొని పండుగ చేసుకున్నారు.

యాలాల: నూతన సంవత్సర వేడుకలను మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాలు, యువకుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆటాపాటలతో సందడిగా గడిపారు. మండలంలోని దేవనూరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు వెంకటయ్యగౌడ్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు.


తాండూరు రూరల్: అమ్మ అనాథాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


పెద్దేముల్: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కేక్ కట్ చేస్తున్న పిల్లలు


తాండూరు రూరల్: కేక్ కటింగ్


తాండూరు రూరల్: ముగ్గు వేస్తున్న చిన్నారులు

లోకల్ వాయిస్

బ్రిడ్జి నిర్మాణం చేయాలి



యాలాల: అడాల్‌పూర్ నుంచి రుక్మాపూర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు మధ్యలో కాగ్నా నదిపై బ్రిడ్జి నిర్మించాలి. ప్రతిరోజు చదువులు, ఉద్యోగాల కోసం, పొలం పనుల కోసం రైతులు నదికి అటు వైపు రైల్వేస్టేషన్‌కు వెళ్తూ రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో నది ఉప్పొంగడంతో ఈ వైపు వెళ్లడం సాధ్యం కాదు, నదిపై బ్రిడ్జి నిర్మిస్తే ఎంతో బాగుంటుంది.

- శేఖర్, అడాల్‌పూర్

వృక్ష సంపదను రక్షించాలి



యాలాల: బాణాపూర్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతం ఎంతో దట్టంగా ఉండేది. కాల క్రమేణా చెట్లను తొలగిస్తున్నారు. దీంతో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ విషయంలో అటవీ అధికారులు స్పందించి అటవీ ప్రాంతంలో మొక్కలు పెంచి అటవీ విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలి.

- రాజు, బాణాపూర్

శుభాకాంక్షలు

తాండూరు రూరల్: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి పీఆర్టీయూ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోమవారం కలిశారు. అల్లాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మయ్య పదవీ విరమణ పొందడంతో ఆయనకు ఈ నెల 4వ తేదీన వీడ్కోలు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమెను హాజరు కావాలని ఆహ్వానించారు. ఆమెను కలిసిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, శశిధర్ తదితరులు ఉన్నారు.


సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

లారీలకు పెనాల్టీలు విధించడం నిలపాలి

తాండూరు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భగవాన్ కరీమ్


సమావేశంలో మాట్లాడుతున్న లారీ ఓనర్స్ ప్రతినిధి

తాండూరు: నిత్యావసర సరుకులతో పాటు ప్రజావసరాలను తీర్చే బరువు మోస్తున్న లారీలపై అక్రమ కేసులు, పెనాల్టీలతో అధికారులు వేధించరాదంటూ తాండూరు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భగవాన్ కరీమ్ డిమాండ్ చేశారు. తాండూరులోని తమ కార్యాలయంలో సోమవారం లారీ ఓనర్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో వందల సంఖ్యలో లారీలను ఫైనాన్స్ పద్ధతిలో తీసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అలాంటి వారిపై అధికారులు జారిమానాల పేరుతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటీవల డ్రైవర్‌లు దొరకడమే కష్టంగా ఉందని, అయితే ప్రభుత్వం అధికారులు మాత్రం పదో తరగతి పాసైన వారికే లారీ నడిపించేందుకు లైసెన్స్‌లను జారీ చేస్తామనడం సమంజసం కాదన్నారు. తాండూరులో ఉన్న లారీ పార్కింగ్‌లో మున్సిపల్ భవనం నిర్మిస్తున్నారని, అయితే తమ లారీలకు మాత్రం ఇంకా పార్కింగ్ స్థలం కేటాయించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని న్నారు. రోడ్డుపైనే లారీలను నిలిపితే పోలీసులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు లారీ ఓనర్‌లకు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గులాం ముస్తఫా పటేల్, మున్సిపల్ కౌన్సిలర్, ఓనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి సుమిత్‌గౌడ్, ప్రతినిధులు చాంద్, నర్సింహారెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.


హాజరైన లారీ ఓనర్స్ ప్రతినిధులు



వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00,
2.00, 6, 9.00
ఇఈ: శ్రీనివాస: 11.00, 2.00,
6.00, 9.00
నెపోలియన్: శివశక్తి:
11.00, 2.00, 6.00, 9.00



తిరుమలలో ప్రజాప్రతినిధులు

యాలాల: కొత్త సంవత్సరం సందర్భంగా మండలానికి చెందిన సర్పంచ్‌లు తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం తిరుపతికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తలనీలాలు సమర్పించారు. తిరుపతికి వెళ్లిన వారిలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భోజిరెడ్డి, సర్పంచ్‌లు వెంకటయ్య(రాఘవపూర్), సాయిలు (అక్కంపల్లి), బాలయ్యగౌడ్ (అచ్యుతాపూర్), రాజు (ఎంపీటీసీ సభ్యుడు), నాయకులు లక్ష్మణ్‌నాయక్, నాగేంద్రప్ప, హాజీపూర్ రవి, తిమ్మాయిపల్లి లక్ష్మయ్య ఉన్నారు.

మైల్వార్ మల్లికార్జున ఆలయానికి నీటి వసతి ఏర్పాటు



బోరు మోటారును ప్రారంభిస్తున్న సర్పంచ్ చంద్రశేఖర్

బషీరాబాద్: మండల పరిధిలోని మైల్వార్ మల్లికార్జున ఆలయం వద్ద జిల్లా పరిషత్ నిధుల నుంచి బోరుబావి తవ్వించారు. ఆలయం దగ్గర శివస్వాములు, అయ్యప్పస్వాములు, భక్తుల కోసం సర్పంచ్ చంద్రశేఖర్ బోరు వేయించారు. గ్రామాభివృద్ధికి మంత్రి మహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎంపీపీ కరుణ సహకారం మరువలేనిదని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు కాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తు న్నారు. మిగిలిపోయిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు వంటి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో కుర్వ తంబన్న, కిష్టప్ప, దేవానందం, నాగేశ్ తదితరులు ఉన్నారు.

అయ్యప్ప దేవాయ నమః



స్వాములకు భిక్ష వడ్డిస్తున్న శ్రావణ్‌కుమార్

బషీరాబాద్: మండల పరిధిలోని అయ్యప్ప స్వాములకు ఎంపీపీ కరుణ అజయ్‌ప్రసాద్ సోమవారం అన్నదానం చేశారు. బషీరాబాద్‌లోని హనుమాన్ మందిరంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఇచ్చారు. సుమారు 400 మంది భక్తులు పాల్గొన్నారు. పూజల్లో స్వాములు సాయిలుగౌడ్, చందర్, పండరి, సునీల్, అంబణ్ణ, చందు, రఘుసుత్రవే, శ్యామప్ప, వెంకటయ్య, మునిస్వామి, టీఆర్ఎస్ నాయకులు అజయ్‌ప్రసాద్, బన్సీలాల్, నర్సిములు, రాజన్న, రవిప్రసాద్, అమర్ ప్రసాద్ పాల్గొన్నారు.స

విద్యార్థుల సేవా నిరతి

పరిగి: విద్యార్థి దశనుంచే సామాజిక సేవా గుణం పెంచుకోవాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాములు, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాఠశాల విద్యార్థులు సమకూర్చిన ఆహార పదార్థాలు, పేస్టులు తదితర వస్తువులను సోమవారం ఆరాధన ఫౌండేషన్ వారికి అందజేశారు.

ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

దోమ: ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెంగాణ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామన్న ఆరోపించారు. మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. దీన్ని నిరసిస్తూ ఈ నెల 27న దళిత మేధావులతో వికారాబాద్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దస్తప్ప, శ్రీను, కాశప్ప, చెన్నయ్య ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

యువత స్వయం ఉపాధితో ఎదగాలి



మన్నెగూడలో హోటల్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

పూడూరు: ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పూడూరు ఎస్‌బీఐ మేనేజర్ శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని మన్నెగుడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజు హోటల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత నిరాశ చెందకుండా స్వయం ఉపాధిబాట పట్టాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రాయితీపై రుణాలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు జాహెద్, తిర్మలయ్యగౌడ్, శ్రీనివాస్, అంజయ్య, గౌస్‌పటేల్, రాములు, రాజు తెలిపారు.

'కేసు ఉపసంహరించుకోవాలని డీఎస్పీని మేం కోరలేదు'

తాండూరు రూరల్: రోహిత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు ఉపసంహరించుకోవాలని కోరిన విషయంలో టీమాస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కేఎన్‌పీఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రప్పకు ఎలాంటి సంబంధం లేదని మాలమహానాడు సంఘం నాయకులు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రోహిత్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి దళితుల ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోహిత్‌రెడ్డి వెంట మాలమహానాడు సంఘం నాయకులు ఉంటారని తెలిపారు. వారు వెళ్లడాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్, పట్టణ ఇన్‌చార్జి పటేల్ కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు రాములు, క్రిస్టియన్ జేఏసీ నాయకులు హేమంత్ కుమార్, ప్రకాశ్ ఖండించారు.

కష్టాలతో ఏడాది ఆరంభం..



తాండూరులో మున్సిపల్ పక్కన ఉన్న ప్రధాన రిజర్వాయర్



మరమ్మతులకు గురైన గేట్ వాల్వ్

తాండూరు: మున్సిపల్ రోజురోజుకు గాడి తప్పుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు సమన్వయం లేకపోవడంతో పౌర సేవలు సక్రమంగా అందడం లేదు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులను లెక్క చేయకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రజా సేవలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పట్టణవాసులకు తాగు నీటిని అందించే ప్రధాన రిజర్వాయర్ వద్ద గేట్ వాల్వ్ మరమ్మతులకు గురవడంతో తాగునీటి సమస్య తలెత్తింది. శనివారం మరమ్మతులకు గురైన గేట్ వాల్వ్‌ను ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు మరమ్మతు పనులు చేయించలేదు. చిన్న వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న నీరు లోతట్టు ప్రాంతాల వారికే అందుతున్నాయి. కొద్దిగా ఎత్తు ఉన్న కాలనీలకు నీటి సరఫరా కావడం లేదు. పండుగ నాడు కూడా జనాలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకుండా పోయారు. తాగునీటి సరఫరాకు అధికారులు ప్రత్యమ్నాయ మార్గాలను ఏర్పాటు చేయకుండా అధికారులు ప్రవర్తించారు. దీంతో కొత్త సంవత్సరం నాడు నీటి కోసం కష్టాలు పడాల్సి వచ్చింది.

వాసవీ క్లబ్ ప్రతినిధుల ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవీ క్లబ్ కార్యవర్గ సభ్యులు

తాండూరు: సామాజిక సేవ చేసే అవకాశం అదృష్టవంతులకే వస్తోందని వాసవీ క్లబ్ ఇంటర్నేషనర్ రీజినల్ చైర్మన్ గౌడంపల్లి శ్రీనివాస్ తెలిపారు. తాండూరు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గం తాండూరు శివారులోని సాయిబాబా ఆలయంలో ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరులో సేవ కార్యక్రమాలతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. పేదలకు చిన్నారులకు, దికులేని వారికి ఆపన్న హస్తం అందిస్తుండడం సంతోషదాయకమన్నారు. క్లబ్ అధ్యక్షుడిగా రోంపల్లి సంతోశ్‌కుమార్, కార్యదర్శిగా గుబ్బ నరేశ్, కోశాధికారిగా నెమలిగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కెలిగారి ప్రవీణ్, పార్శి వెంకటదాస్, సంయుక్త కార్యదర్శులుగా అయిత శ్రీకాంత్, చల్ల గుణవర్ధన్, సలహాదారులుగా కందూరి ప్రమోద్, మెడిశెట్టి శ్రీనివాస్, పీఆర్‌ఓగా చల్ల వినయ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ వినోజ్, జిల్లా కో ఆర్డినేటర్‌లుగా సుభాశ్, కందూరి శ్రీనివాస్ తదితరులున్నారు.



చెట్ల పొదల్లో ట్రాన్స్‌ఫార్మర్



నవాబుపేట: మండలంలోని గొల్లగూడలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చెట్లపొదలు పూర్తిగా కప్పేశాయి. గాలి వీచినప్పుడు అవి తీగలకు తగిలి ఫీజు ఎగిరిపోతోంది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. సమస్య పరిష్కరించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

ఇష్టారీతిగా 'భగీరథ' గుంతలు

- ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణంపై ఆరోపణలు
- పాఠశాల ఆవరణలో గుంతల తవ్వకం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

మర్పల్లి:

ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పథకం కింద ఓహెచ్‌ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ కోసం తవ్విన గుంతలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇష్టారీతిలో తవ్వడంతో స్థానిక విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బూచన్‌పల్లిలో 40 వేల లీటర్ల సామర్థ్యం గల రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులు ఉన్నాయి. ట్యాంకులు ఎత్తు ప్రదేశంలో నిర్మిస్తే ప్రతి ఇంటికీ తాగునీరు వస్తుంది. బూచన్‌పల్లిలో ప్రస్తుతం ఉన్న ట్యాంకులు దిగువన ఉండడంతో ఇంత వరకు 3 కాలనీలకు తాగునీరు సరఫరా చేసిన దాఖలులేవు. ఆ కాలనీల వారు తమ సొంత డబ్బు పెట్టుకుని బోర్లు వేసుకుని తాగునీటిని సరఫరా చేసుకుంటున్నారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామానికి రెండు ట్యాంకులు మంజూరయ్యాయి. ట్యాంకులు నిర్మించేందుకు ఎత్తు ప్రదేశంలోని ప్రభుత్వ భూమి ఉపయోగకరంగా ఉన్నా సదర్ కాంట్రాక్టర్ ప్రభుత్వ స్థలంలో కాకుండా వేరే స్థలంలో వీటిని నిర్మించేందుకు పూనుకున్నారు. దీనికి సదరు అధికారులు కాంట్రాక్టర్‌కు వత్తాస్ పలికి ఇంతకు ముందు పాఠశాల ఆవరణలో నిర్మించిన ట్యాంకుకు 100 గజాల సమీపంలో 3వ ట్యాంకును నిర్మించడంతో ఎత్తు ప్రదేశంలో ఇండ్లు నిర్మించుకున్న కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో ట్యాంకు నిర్మించి, అన్ని కాలనీలకు తాగునీరు వచ్చేలా ప్రభుత్వ ఖాళీ స్థలంలో ట్యాంకు నిర్మించేందుకు తగిన చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో పిల్లర్ల కోసం తవ్విన గుంతలు

న్యూస్ బాక్స్

ఎన్నికల హామీలు నెరవేర్చిన సీఎం: ఎంపీపీ



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ తదితరులు

మర్పల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నారని ఎంపీపీ సుమిత్రమ్మ అన్నారు. మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు శోభారాణి, మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ రామేశ్వర్‌తో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తానని రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. రైతుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే విద్యుత్ సరఫరాలో ఎలాంటి కోతలు లేకుండా చేశారన్నారు. మిషన్ భగీరథ పనులు పూర్తికాగానే ప్రతి ఇంటికీ తాగునీరు రానుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల చైర్మన్ సంజీవరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు అశోక్, దేవదాస్, అలీం, మశ్చందర్ రైతులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు



జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎంపీడీఓ సత్తయ్య

అనంతగిరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతారెడ్డికి వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య సోమవారం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో విశ్వంపంతులు ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న రాఘవన్ నాయక్

కొటాలగూడెం సర్పంచ్

జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి మండలంలోని కొటాలగూడెం సర్పంచ్ రాఘవన్‌నాయక్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని ఆమె నివాసంలో మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ కృషి

మోమిన్‌పేట:

సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ కృషి చేశారని మాజీ సర్పంచ్ శ్రీరాములు అన్నారు. ఏన్కతలలో నిత్య మాల కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తలాడ్కానంద్, మల్లేశం, మాజీ సర్పంచ్ అనంతయ్య, నాయకులు నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పోచయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

లోకల్ వాయిస్

కొనుగోలు గడువు పెంచాలి



నవాబుపేట: ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మక్కల కొనుగోళ్ల గడువును పెంచాలి. ఇప్పటికీ చాలామంది రైతుల వద్ద మక్కల నిల్వలు ఉన్నాయి. గడువు పెంచక పోతే రైతులు దళారుల వద్ద విక్రయించి నష్టపోతారు. ఇష్టారీతిలో ధర పెడతారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి గడువును పెంచాలి.

- నర్సింలు, మాజీ ఎంపీపీ, నవాబుపేట

సీసీ రోడ్డు వేయరా?



నవాబుపేట: మండల కేంద్రం నుంచి ఎత్‌రాజ్‌పల్లి వరకు సీసీ రోడ్డు మంజూరైంది. దీని కోసం పాత బీటీ రోడ్లను మరమ్మతుల్లో భాగంగా పూర్తిగా తీసేసి రెండు నెలలైంది. కానీ ఇంత వరకు సీసీ రోడ్డు వేయడంలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సీసీ రోడ్డు వెంటనే వేయాలి.

- నర్సింలు, యావాపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర

12

మన వికారాబాద్

సాక్షి వికారాబాద్

మంగళవారం | జనవరి | 2 | 2018





హలో: ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్ (తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



చెత్తా చెదారాన్ని తొలగించాలి

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. పాత బస్టాండ్ ఎదుట పేరుకుపోయిన చెత్తాచెదారంతో పెంటకుప్పలా తలపిస్తోందని వారు తెలిపారు. దీంతో దుర్వాసన వస్తోందని, బస్టాండ్‌లో నిలబడలేకపోతున్నామని, బస్సుల కోసం రోడ్డుపై నిలబడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మోమిన్‌పేట: ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు



అనంతగిరి: శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు



అనంతగిరి: కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ, తదితరులు

అనంతగిరి: నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకొన్నారు. అర్ధరాత్రి 12 దాటాక అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలు వార్డుల్లో ప్రజలంతా కలిసి ఆడుతూ పాడుతూ గడిపారు. బాణాసాంచా పేల్చి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు రాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. సీఐ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో పెట్రోలింగ్, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు బీజేఆర్ చౌరస్తాలో ఎస్ఐ సురేష్ కేక్ కట్ చేసి స్వాగతం పలికారు.

ధారూరులో..

ధారూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల నుంచి వరకు ఆదివారం రాత్రి 12 గంటలకు వరకు వివిధ కార్యక్రమాలతో బిజీబిజీగా గడిపారు. 2017 వీడ్కోలు పలికి 12.01 గంటలకు కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండల కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహిళలు వాకిళ్లను రంగురంగుల రంగవల్లులతో అందంగా ముస్తాబుచేశారు. ముగ్గులతో 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

మోమిన్‌పేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చిల్లో క్రిస్టియన్లు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రిస్టియన్లు నూతన వస్త్రాలు ధరించి ఉదయం చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుకొన్నారు.

మర్పల్లిలో..

మర్పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంషేట్‌పల్లిలోని హనుమాన్ దేవాలయం వద్ద సత్యనారాయణ వ్రత దీక్షలు చేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ నిర్వాహకులు నాయబ్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ చేశారు.



మర్పల్లి: పూజలో పాల్గొన్న మహిళలు



మర్పల్లి: సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు



ధారూరు: నృత్యాలు చేస్తున్న చిన్నారులు

న్యూస్ బాక్స్

రేపటి నుంచి యోగా ప్రత్యేక శిబిరం

వికారాబాద్ అర్బన్: పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో బుధవారం నుంచి ప్రత్యేక యోగా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు అనంతయ్య, వీరేషం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరం ఉదయం, సాయంత్రం ఉంటుందని పేర్కొన్నారు. ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 9వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడిగా రంగారెడ్డి



నియామక పత్రాన్ని తీసుకుంటున్న దృశ్యం

నవాబుపేట: చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ బీబ్లాక్ అధ్యక్షుడిగా ఎల్.రంగారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకంతో చేవెళ్ల నియోజకవర్గం బీబ్లాక్ అధ్యక్షుడిగా నియమించడానికి కృషి చేసిన మాజీ మంత్రి సబితారెడ్డి, జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రాన్ని మాజీ మంత్రి చేతుల మీదగా ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెపు మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్లు ప్రభాకర్, ఎక్బాల్, నాయకులు బాల్‌రెడ్డి, రఫీ, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ





అన్వేష్
పశు వైద్యాధికారి, మోమిన్‌పేట

అంశం: గొర్రెల యూనిట్ల పంపిణీ

ప్రశ్న: మండలంలో ఎన్ని సంఘాలను ఏర్పాటు చేశారు?

జవాబు: మండలంలోని 20 పంచాయతీల్లో 19 గొల్ల, కురుమ సంఘాలను ఏర్పాటుచేశాం. అందులో 1200 మంది లబ్ధిదారులు సభ్యులుగా చేరారు.

ప్రశ్న: మొదటి విడతలో ఎంత మందికి గొర్రెలు ఇప్పించారు?

జవాబు: ఇప్పటి వరకు 90 యూనిట్లకు విడతల వారీగా ఎంపిక చేసి గొర్రెలు ఇప్పించాం.

ప్రశ్న: ఇంకా ఎవరైన లబ్ధిదారులు డీడీలు కట్టి గొర్రెలు తెచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారా?

జవాబు: ప్రస్తుతం 220మంది లబ్ధిదారులు డీడీలు కట్టి గొర్రెలను తెచ్చుకొనేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలో వారికీ ఇప్పిస్తాం.

ప్రశ్న: కర్ణాటక రాష్ట్రం నుంచి తెచ్చిన గొర్రెలు బతకడం లేదంటున్నారు. నిజమేనా?

జవాబు: అలాంటిది ఏమీలేదు. రవాణా చేయడం వల్ల అలసిపోయి ఆహారం సరిగా అందక నిరసించి పోతున్నాయి. వారం రోజులు గడిస్తే ఆరోగ్యంగా తయారవుతున్నాయి.

ప్రశ్న: కొంతమంది లబ్ధిదారులు చనిపోతున్నాయన్న నెపంతో అమ్ముకొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమేనా?

జవాబు: అమ్ముకుంటున్నారా సంగతి నా దృష్టికి రాలేదు. త్వరలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి విచారణ చేస్తాం. అమ్ముకున్నట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తాం.

ప్రశ్న: సరైన వైద్యం అందడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏమంటారు?

జవాబు: ప్రభుత్వం సంచార వైద్యాన్ని ఏర్పాటుచేసింది. మేము అందుబాటులో లేకుంటే 106 సమాచారం అందిస్తే చాలు వెంటనే వైద్యం అందుతుంది.

– మోమిన్‌పేట: